AKANDA BHOOMI
RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య
సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 246 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, శనివారం 18-10-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,



సామాన్యులకు ఉపయోగపడేలా పోస్టల్, బీఎస్ఎన్ఎల్ సంస్థల పురోగతి



ఓట్ల కోసమే బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ హైడ్రామా

## ఏపీ వైపు చూస్తున్న విదేశీ సంస్థలు



- విదేశీ పెట్టుబడుల కోసం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ యూరప్ పర్యటన
- స్విట్జర్లాండ్, జర్మనీ పారిశ్రామికవేత్తలతో వరుస సమావేశాలు
- ప్రముఖ వస్త్ర తయారీ సంస్థ 'ఒలివర్'తో మంత్రి కీలక చర్చలు మిగతా 2లో

గూగుల్ 15 బిలియన్ డాలర్ల ని ఏఐ డేటా హబ్ ఏర్పాటుపై ప్రస్తావన

తన ఆనందాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకున్న సీఎం

చిన్న రాష్ట్రమైనా పెట్టుబడుల్లో ముందున్నామని వ్యాఖ్య

జీఎస్టీ పోటీల విజేతలతో సీఎం చంద్రబాబు భేటీ

భవిష్యత్తును మార్చేది సంస్కరణలేనన్న ముఖ్యమంత్రి

13 జిల్లాల నుంచి ఎంపికైన 17 మంది విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం

జీఎస్టీ ప్రయోజనాలపై విద్యార్థుల చక్కటి అవగాహన

సంస్కరణల ఫలాలు అందడానికి సమయం పడుతుందన్న సీఎం

భవిష్యత్తును మార్చేది సంస్కరణలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.

మారుతున్న కాలానికి అనుగుణంగా.. సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు.

జీఎస్టీ సంస్కరణలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ ప్రచారంలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లోని విజేతలు శుక్రవారం ముఖ్యమంత్రిని రాష్ట్ర సచివాలయంలో కలిశారు.

### భవిష్యత్తును మార్చేది

# సంస్కరణలే

**విద్యార్థుల జీఎస్టీ అవగాహన అద్భుతం**

**విశాఖపై వాల్ స్ట్రీట్ జర్నల్ కథనంపై సీఎం చంద్రబాబు హర్షం**

**ప్రపంచ టెక్నాలజీ పెట్టుబడుల పటంలో విశాఖకు చోటు**



జీఎస్టీ వంటి సంస్కరణలను అర్థం చేసుకుని వాటిపై ఎస్సే రైటింగ్ కాంపిటీషన్లు, పెయింటింగ్, ఉపన్యాస పోటీల్లో పాల్గొనడం... వాటిల్లో విజేతలుగా నిలవడం అభినందించదగ్గ విషయమని ముఖ్యమంత్రి అన్నారు.

భవిష్యత్తును మార్చేది సంస్కరణలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మిగతా 2లో

### విద్యార్థులకు అండగా ఉండటం

## ప్రభుత్వ బాధ్యత కాదా?




- పచ్చకామెర్ల బాధితులకు 5 లక్షలు అందించిన బొత్స
- వైఎస్ జగన్ కేజీహెచ్‌కు వెళ్లడాన్ని కూడా రాజకీయం చేస్తే ఎలా అని ప్రశ్నించారు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.
- మంచి నీరు కలుషితం అయ్యాయి కాబట్టి పచ్చ కామెర్లు వచ్చాయని చెప్పుకోవడం కూటమి ప్రభుత్వానికి సిగ్గు చేటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మిగతా 2లో

## అందుకే భారత్ మానుంచి చమురు కొంటోంది


రష్యా నుంచి డిస్కౌంట్‌లో వస్తున్న చమురు కొనుగోలును భారత్ నిలిపివేస్తుందంటూ, దీనిపై ప్రధాని మోదీ తనకు హామీ ఇచ్చారంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన కామెంట్లను ఇప్పటికే భారత్ ఖండించింది.



రష్యా నుంచి డిస్కౌంట్‌లో వస్తున్న చమురు కొనుగోలును భారత్ నిలిపివేస్తుందంటూ, దీనిపై ప్రధాని మోదీ తనకు హామీ ఇచ్చారంటూ అమెరికా అధ్యక్షుడు మిగతా 2లో

## ఉద్యోగాలకు ఏఐ ముప్పు కాదు.. ఏఐ వాడే మీ సహోద్యోగే అసలు ముప్పు!

ఏఐతో ఉద్యోగాలకు ముప్పు లేదన్న డెలాయిట్ గ్లోబల్ ఏఐ లీడర్ నితిన్ మిట్టల్



భారత్ సొంత ఏఐ మోడల్స్ అభివృద్ధి చేయాలని సూచనఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మన ఉద్యోగాలను లాక్కుంటుందని ఆందోళన చెందడం కంటే, దానిని వేగంగా నేర్చుకుంటూ ముందుకు వెళ్తున్న మిగతా 2లో

## 42 శాతం బీసీ రిజర్వేషన్లు రాజ్యాంగ బద్ధంగా ఇవ్వాలి



- అవసరాన్ని బట్టి జనాభా లెక్కల ప్రకారం 50 శాతం పెరిగితే బిసి రిజర్వేషన్లు పెంచుకోవచ్చని గతంలోనే సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిందని అగ్రవర్ణాలకు 10 శాతం పెంచినపుడు మాకు కూడా పెంచాల్సిందేనని బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు.
- స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ ఈనెల 18న జరుపతలపెట్టిన బిసి హక్కుల కోసం బిసి రాష్ట్ర బంద్ కు మద్దతుగా శుక్రవారం దిల్‌సుఖ్‌నగర్ చౌరస్తా నుండి మూసారాంబాగ్ చౌరస్తా వరకు బిసి సంఘాల నాయకులు కార్యకర్తలతో కలిసి పాదయాత్ర చేసారు.

అవసరాన్ని బట్టి జనాభా లెక్కల ప్రకారం 50 శాతం పెరిగితే బిసి రిజర్వేషన్లు పెంచుకోవచ్చని గతంలోనే సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిందని మిగతా 2లో

మన్ననూరు-శ్రీశైలం వరకు ఎలివేటెడ్ కారిడార్‌కు రూ.7,500 కోట్లు

రెండేళ్ల ప్రజా ప్రభుత్వ పాలన ఉత్సవాల కోసం కేబినెట్ సబ్ కమిటీ

వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్‌కు 448 హెక్టార్ల భూసేకరణకు నిర్ణయం

23న మళ్లీ కేబినెట్.. ఆ సమావేశంలో స్థానిక ఎన్నికలపై స్పష్టత

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి బీసీ రిజర్వేషన్ల అంశం మరోసారి కీలక మలుపు తిరిగింది.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నానికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగలడంతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో ప్రత్యామ్నాయ వ్యూహాలపై విస్తృత చర్చ జరిగినట్లు తెలుస్తోంది.

ప్రభుత్వ పరంగా కాకుండా, రాజకీయ నిర్ణయంతో ముందుకు సాగాలనే ప్రతిపాదన ఇప్పుడు తెరపైకి వచ్చింది.

సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో, స్థానిక ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీలకు) న్యాయం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ పరంగానే 42% రిజర్వేషన్లు అమలు చేసి ఎన్నికలకు వెళ్లాలని మెజార్టీ మంత్రులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సూచించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

### వానాకాలంలో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం

# సేకరణకు ఓకే

**ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత**

**పంచాయతీ ఎన్నికల్లో పోటీపై రాష్ట్ర కేబినెట్ నిర్ణయం**

**మెట్రోరైల్ టేకోవర్‌పై సీఎస్ అధ్యక్షతన అధికారుల కమిటీ**

**నల్సార్ వర్సిటీలో స్థానికులకు ప్రవేశాలు 50 శాతానికి పెంపు**

ఈసారి వానాకాలంలో దాదాపు 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడానికి కేబినెట్ నిర్ణయించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కేవలం 50 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రం తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు సంకేతాలు ఇచ్చిందని, అయితే అదనంగా మరో 15 నుంచి 20 లక్షల మెట్రిక్ టన్ను లు తీసుకోవాలని హైకోర్టు నిర్ణయం తీసుకుందన్నారు



తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి బీసీ రిజర్వేషన్ల అంశం మరోసారి కీలక మలుపు తిరిగింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నానికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగలడంతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో ప్రత్యామ్నాయ వ్యూహాలపై విస్తృత చర్చ జరిగినట్లు తెలుస్తోంది.ప్రభుత్వ పరంగా కాకుండా, రాజకీయ నిర్ణయంతో ముందుకు సాగాలనే ప్రతిపాదన మిగతా 2లో

### బీజేపీ బీసీ బంద్‌లో

# పాల్గొనడం ఏంటి

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకు బీసీ కుల సంఘాలు, బీసీ సంఘాలు ఏకమై ఎంపీ ఆర్.కృష్ణయ్య చైర్మన్‌గా జాయింట్ యాక్షన్ కమిటీ గా ఏర్పడింది.

.ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల అమలుకు విడుదల చేసిన జీవోపై హైకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో బంద్ చేపట్టాలని నిర్ణయించారు.

బీసీ జేఏసీ చేపడుతున్న బంద్ మద్దతు ఇవ్వాలని తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలను కల్వకుంట్ల కవిత కు బీసీ జేఏసీ చైర్మన్ ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు.



రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకు బీసీ కుల సంఘాలు, బీసీ సంఘాలు ఏకమై ఎంపీ ఆర్.కృష్ణయ్య చైర్మన్‌గా జాయింట్ యాక్షన్ కమిటీ గా ఏర్పడింది.ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల అమలుకు విడుదల చేసిన జీవోపై హైకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో బంద్ చేపట్టాలని నిర్ణయించారు. అయితే, బీసీ జేఏసీ చేపడుతున్న మిగతా 2లో

## తయారీ కేంద్రంగా భారత్



- వేగవంతం.. 2047 నాటికి వికసిత్ భారత్ సాధనే లక్ష్యం
- కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏపీ అభివృద్ధిని విస్మరించడంతో దేశానికి నష్టం
- దేశాన్ని ముందుకు నడిపే శక్తి ఆంధ్రాకు ఉన్నా.. అభివృద్ధి కోసం పోరాటం చేయాల్సిన పరిస్థితి
- ఎన్డీఏ హయాంలో ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రం మారుతోంది మిగతా 2లో

### గూగుల్‌తో ఆ మాట

# చెప్పిస్తే సన్మానం చేస్తాం

**అందులో తప్పేముంది?**

వైజాగ్‌లో గూగుల్ డాటా సెంటర్ రాకతో దాదాపు రెండు లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయంటూ కూటమి ప్రభుత్వం, దాని అనుకూల మీడియా.. సోషల్ మీడియాల్లో విస్తృతంగా ప్రచారం చేసుకుంటోంది.





వైజాగ్‌లో గూగుల్ డాటా సెంటర్ రాకతో దాదాపు రెండు లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయంటూ కూటమి ప్రభుత్వం, దాని అనుకూల మీడియా.. మిగతా 2లో

### మెడికల్ కాలేజీలను

# పీపీపీతో చేస్తే తప్పేంటి?

**అసెంబ్లీ కి రా చర్చిద్దాం అంటే వచ్చే ధైర్యం లేదు**

పీపీపీ మోడల్‌లో మెడికల్ కళాశాలల నిర్మాణం వల్ల నష్టం లేదని మంత్రి సత్యకుమార్ యాదవ్ మరోసారి స్పష్టం చేశారు.

వైసీపీ అసత్య ప్రచారంతో రాద్ధాంతం చేస్తుందని మండిపడ్డారు.



పీపీపీ మోడల్‌లో మెడికల్ కళాశాలల నిర్మాణం వల్ల నష్టం లేదని మంత్రి సత్యకుమార్ యాదవ్ మిగతా 2లో

## అందుకే భారత్ మానుంచి చమురు కొంటోంది

డొనాల్డ్ ట్రంప్ చేసిన కామెంట్లను ఇప్పటికే భారత్ ఖండించింది.దీనిపై రష్యా కూడా స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది."రష్యా చమురు భారత ఆర్థిక వ్యవస్థకు కీలకం. మేము భారత ప్రభుత్వ విధానాన్ని అర్థం చేసుకుని ముందుకు సాగుతున్నాము. అది భారత ప్రజల, ఆ దేశ ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాలను ప్రతిబింబిస్తుంది. ఆ లక్ష్యాలు రష్యా-భారత్ సంబంధాలకు విరుద్ధంగా ఉండవు. చమురు, గ్యాస్ అంశాలపై భారత్‌తో సహకారం కొనసాగిస్తాము" అని రష్యా పేర్కొంది. భారత్-అమెరికా సంబంధాలలో తాము జోక్యం చేసుకోబోమని రష్యా చెప్పింది. అయితే, భారత్-రష్యా మధ్య దీర్ఘకాల బంధాన్ని గుర్తుచేసింది. "మేము ద్వైపాక్షిక సంబంధాలను గౌరవిస్తాము. భారత్‌కు రష్యాతో ద్వైపాక్షిక సంబంధం ఉంది" అని పేర్కొంది.యుక్రెయిన్‌లో 2022 ఫిబ్రవరిలో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి భారత్‌పై అమెరికా ఒత్తిడి తెచ్చే ప్రయత్నాలు చేస్తోంది. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను ఆపాలని అంటోంది.కాగా, ట్రంప్ చేసిన కామెంట్లపై భారత్ స్పందిస్తూ.. ట్రంప్, మోదీ మధ్య ఫోన్ సంభాషణ జరగలేదని స్పష్టం చేసింది. విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ దీనిపై మాట్లాడుతూ.. దేశంలోని వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని దేశ చమురు దిగుమతులు చేసుకుంటున్నట్లు చెప్పారు.

## ఉద్యోగాలకు ఏఐ ముప్పు కాదు..
## ఏఐ వాడే మీ సహోద్యోగే అసలు ముప్పు!

మన సహోద్యోగుల గురించి ఆందోళన చెందడం మంచిదని డెలాయిట్ గ్లోబల్ ఏఐ లీడర్ నితిన్ మిట్టల్ కీలక వ్యాఖ్యలు చేశారు. అసలైన పోటీ టెక్నాలజీతో కాదని, ఆ టెక్నాలజీని అందిపుచ్చుకున్న తోటి ఉద్యోగులతోనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్ 2025లో పాల్గొన్న ఆయన, "ఏఐ మన ఉద్యోగాలను తీసేస్తుందా?" అనే ప్రశ్నకు సమాధానమిచ్చారు. "సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్, కస్టమర్ సపోర్ట్, కాల్ సెంటర్లు, కోడింగ్ వంటి కొన్ని ఉద్యోగాలపై ఏఐ ప్రభావం తప్పకుండా ఉంటుంది. అయితే ఇప్పటివరకు ఏఐ వల్ల నేరుగా ఒక్క ఉద్యోగం కూడా పోలేదు. ఏఐతో ఎలా పనిచేయాలో తెలుసుకున్న మరో వ్యక్తి వల్లే ఉద్యోగాలు పోతున్నాయి" అని ఆయన వివరించారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్లు రాజ్యాంగ బద్ధంగా ఇవ్వాలి

అగ్రవర్ణాలకు 10 శాతం పెంచినపుడు మాకు కూడా పెంచాల్సిందేనని బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ ఈనెల 18న జరుపతలపెట్టిన బిసి హక్కుల కోసం బిసి రాష్ట్ర బంద్ కు మద్దతుగా శుక్రవారం దిల్‌సుఖ్‌నగర్ చౌరస్తా నుండి ముసారాంబాగ్ చౌరస్తా వరకు బిసి సంఘాల నాయకులు కార్యకర్తలతో కలిసి పాదయాత్ర చేసారు. వందలాదిమంది పాల్గొన్న పాదయాత్రనుద్దేశించి అయన మాట్లాడారు.బీసీలకు రాజకీయ ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు సరైన వాటా ఇవ్వాలంటూ నినాదాలు చేసారు. బీసీ సమాజం పట్ల నిర్లక్ష్యం ఆపాలన్నారు. బీసీలకు సమాన హక్కులు కల్పించేవరకు మా పోరాటం కొనసాగుతుందని తెలిపారు. బిసిలంటే చిన్నచూపు చూస్తున్నారని మేం చదువుకుంటే ఓర్వరు స్కాలర్ షిప్ వస్తే తట్టుకోరు దేశంలో బతకాలంటేనే కష్టంగా మారింది. రిజర్వేషన్ల అంశం సడలించే వరకు విశ్రమించేదిలేదని పేర్కొన్నారు. ఏమి చేస్తారో చూస్తామని ఒక్కొక్కరి సంగతని తేల్చుతామని హెచ్చరించారు.హైకోర్టు స్టే ఇవ్వడంలో ఎలాంటి హేతుభద్దత లేదన్నారు. రాజ్యాంగ బద్దంగా జీవో నెంబర్ 9 విడుదల చేసారని మొదటి రోజు, రెండోరోజు స్టే ఇవ్వలేదని ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చినంక స్టే ఇచ్చి బిసిల నోటికాడ బుక్క తీసేసారని విమర్శించారు. 76 ఏండ్లుగా బిసిలకు అన్యాయం జరిగిందన్నారు. 35 బిసి సంఘాలు, 136 కులసంఘాల ఆధ్వర్యంలో బిసి జాక్ ఏర్పడిందని ఈ బంద్ కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలుపుతున్నాయని తెలిపారు. శాంతియుత వాతావరణంలో అహింసా మార్గంలో బంద్ నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. విద్యా, వ్యాపార, వాణిజ్య అన్ని వర్గాల వారు తమ బంద్ కు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## తయారీ కేంద్రంగా భారత్

'21వ శతాబ్దం భారత్‌ది.. 140 కోట్ల మంది భారతీయులది.. ఇప్పుడు ప్రపంచం అంతా భారత్‌ను ఓ తయారీ కేంద్రంగా చూస్తోంది.. భారత దేశ సామర్థ్యాన్ని మొత్తం ప్రపంచం గమనిస్తోంది.. దేశాభివృద్ధికి పునాది పడింది ఆత్మ నిర్భర్ భారత్‌తోనే.. 2047కు వికసిత్ భారత్ లక్ష్యంగా ముందడుగు వేస్తున్నాం. ఓకల్ ఫర్ లోకల్ పేరుతో ప్రజలు మన తయారీ రంగాన్ని ప్రోత్సహించాలి. ప్రతీ రంగంలో దేశం కొత్త రికార్డులు నెలకొల్పుతోంది' అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సూపర్ జీఎస్టీసూపర్ సేవింగ్స్ పేరుతో కర్నూలు సమీపంలోని నన్నూరు వద్ద ఎన్డీఏ ప్రభుత్వం గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి వాహనం 16 నెలలుగా వేగంగా కదులుతోందని, డబుల్ ఇంజన్ సర్కారు వేగంగా నడుస్తోందని చెప్పారు. ఢిల్లీ, అమరావతి రెండూ వేగవంతంగా అభివృద్ధి వైపు పయనిస్తున్నాయన్నారు. రోడ్లు, విద్యుత్, రైల్వే, హైవే, వాణిజ్యం, పరిశ్రమలతో పాటు పలు ప్రాజెక్టులకు సంబంధించి రూ.13,400 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం పరిశ్రమలకు ఊతమిచ్చి ప్రజల అభివృద్ధికి దోహదం చేస్తోందని, ఈ ప్రాజెక్టులతో కర్నూలు, పరిసర ప్రాంతాలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు.

## ఏపీ వైపు చూస్తున్న విదేశీ సంస్థలు

ఆంధ్రప్రదేశ్‌కు విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సానుకూల ఫలితాలనిస్తున్నాయి. రాష్ట్రానికి పరిశ్రమలు, సాంకేతిక సహకారం, నూతన ఆవిష్కరణలలో భాగస్వామ్యాలను తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్విట్జర్లాండ్, జర్మనీ దేశాల్లో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఓ స్విస్ సంస్థ భారత్‌లో తమ కార్యకలాపాలు ప్రారంభించేందుకు ఆసక్తి చూపడం విశేషం.మంత్రి శ్రీనివాస్ గురువారం స్విట్జర్లాండ్‌లో పర్యటించారు. అత్యంత నాణ్యమైన వస్త్ర ఉత్పత్తుల తయారీలో అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన 'ఒలివర్' కంపెనీ ప్రతినిధులు, ఇతర టెక్స్‌టైల్ పరిశ్రమ ప్రముఖులతో ఆయన సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల స్థాపనకు ఉన్న అనుకూలతలు, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాల గురించి వారికి వివరించారు.

## విద్యార్థులకు అండగా
## ఉండటం ప్రభుత్వ బాధ్యత కాదా?

వైఎస్ జగన్ కేజీహెచ్‌కు వెళ్లడాన్ని కూడా రాజకీయం చేస్తే ఎలా అని ప్రశ్నించారు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ. మంచి నీరు కలుషితం అయ్యాయి కాబట్టి పచ్చ కామెర్లు వచ్చాయని చెప్పుకోవడం కూటమి ప్రభుత్వానికి సిగ్గు చేటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లల విషయంలో విద్యాశాఖ మంత్రి లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు.పచ్చకామెర్ల మృతుల కుటుంబాలకు వైఎస్సార్‌సీపీ ఆర్థిక సాయం అందించింది. పచ్చ కామెర్లతో మృతిచెందిన విద్యార్థులు కల్పన, అంజలి.. రెండు కుటుంబాలకు రూ.5 లక్షలు చొప్పున వైఎస్సార్‌సీపీ ఆర్థిక సాయం అందజేసింది. ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు.

## ఓట్ల కోసమే బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ హైడ్రామా

రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు అఖిలపక్షంతో ప్రధాని నరేంద్ర మోడీ ని కలవాలనుకున్న అపాయింట్ ఇవ్వలేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు.రాష్ట్ర బీజేపీ నేతలు అపాయింట్‌మెంట్ ఇప్పిస్తే ప్రధానికి కలుస్తామని తెలిపారు. కానీ, బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటుందని, రేపటి బంద్ ఆ పార్టీకి వ్యతిరేకంగా జరగుతోందని సంచలన వ్యాఖ్యలు చేశారు.అయితే, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేసిన ఆరోపణలపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఓట్ల కోసమే కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపై డ్రామాలు ఆడుతోందని మండిపడ్డారు. 42 శాతం బీసీ కోటాపై ఆ పార్టీకి చిత్తశుద్ధి లేదన్నారు. నిజంగానే బీసీలపై ప్రేమే ఉంటే మొదలు కేబినెట్‌లో అమలు చేసిన చూపించాలని సవాలు విసిరారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికైన 10 మంది బీసీ బిడ్డలకు మంత్రులుగా అవకాశం ఇవ్వాలన్నారు. స్థానిక ఎన్నికలు నిర్వహించే ఉద్దేశం కాంగ్రెస్ పార్టీకి లేనే లేదన్నారు. జనగణన, కులగణన తర్వాతే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఎంపీ రఘునందన్ రావు అన్నారు.

## సామాన్యులకు ఉపయోగపడేలా
## పోస్టల్, బీఎస్ఎన్ఎల్ సంస్థల పురోగతి

భారతదేశంలో ప్రతి మారుమూల గ్రామానికి భారత్ నెట్ సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. ఒక ప్రాంతంలో పరిశ్రమలు రావడానికి కావలిసిన ఎకో సిస్టమ్స్ అభివృద్ధి చేయడానికి అనేక రాయితీలు ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఒకసారి ఎకో సిస్టమ్ ఏర్పాటు అయిన తర్వాత రాయితీలు ఇవ్వాల్సిన అవసరం ఉండదని చెప్పుకొచ్చారు. ఇవాళ(శుక్రవారం) ఢిల్లీ వేదికగా మీడియాతో మాట్లాడారు పెమ్మసాని చంద్రశేఖర్.ప్రస్తుతం గూగుల్ డాటా సెంటర్ ఏర్పాటైన తర్వాత చాలా సంస్థలు ఆ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపిస్తున్నాయని వివరించారు. బెంగళూర్ లాంటి ప్రాంతాల్లో ఒక ఎకో సిస్టం ఏర్పాటైందని.. ఆ ప్రాంతంతో విశాఖపట్నానికి పోలిక అవసరం లేదని స్పష్టం చేశారు. పోస్టల్, బీఎస్ఎన్ఎల్, తదితర సంస్థలను కామన్ మ్యాన్‌కు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు పెమ్మసాని చంద్రశేఖర్.

# వానాకాలంలో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు ఓకే

ఇప్పుడు తెరపైకి వచ్చింది.సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో, స్థానిక ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీలకు) న్యాయం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ పరంగానే 42% రిజర్వేషన్లు అమలు చేసి ఎన్నికలకు వెళ్లాలని మెజార్టీ మంత్రులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సూచించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అంటే, న్యాయపరమైన చిక్కులను అధిగమించేందుకు, టికెట్ల కేటాయింపులో పార్టీ తరపున ఈ రిజర్వేషన్లను పాటించడం ద్వారా బీసీలకు అండగా నిలవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ ప్రతిపాదన రాష్ట్రంలోని బీసీ వర్గాలకు సామాజిక న్యాయం కల్పించాలనే ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనంగా కనిపిస్తోంది.మంత్రుల సూచనల మేరకు, ఈ కీలక రాజకీయ ప్రతిపాదనపై ఈ నెల 19న జరిగే తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నారు. పార్టీపరంగా రిజర్వేషన్ల అమలుకు సంబంధించిన విధివిధానాలు, ఎన్నికల వ్యూహాలపై ఈ సమావేశంలో లోతుగా చర్చ జరగనుంది. రాజకీయంగా ఈ నిర్ణయం పట్ల సానుకూలత వ్యక్తమైతే, తదుపరి అడుగులకు మార్గం సుగమం అవుతుంది. పీఏసీ సమావేశంలో గ్రీన్ సిగ్నల్ లభించిన వెంటనే, ఈ నెల 23న రాష్ట్ర క్యాబినెట్ మరోసారి సమావేశం కానుంది. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు పార్టీపరంగా 42 శాతం రిజర్వేషన్ల అమలు నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ఈ ప్రకటనతో తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికల ప్రక్రియ వేగవంతమై, బీసీల రాజకీయ భాగస్వామ్యంపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఈ మొత్తం పరిణామం బీసీల సంక్షేమం పట్ల కాంగ్రెస్ పార్టీ నిబద్ధతను తెలియజేసే చర్యగా రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.స్థానిక ఎన్నికల్లో పోటీ చేయడానికి ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలున్నవారు అనర్హులన్న నిబంధనను ఎత్తివేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. రాష్ట్రంలో జనాభా నియంత్రణ కట్టుదిట్టంగా అమలవుతున్న తరుణంలో ఈ గరిష్ట నిబంధనను అమలు చేయాల్సిన అవసరం లేదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. సీఎం, మంత్రులు జిల్లాల పర్యటనకు వెళ్లినప్పుడు ఈ నిబంధనను తొలగించాలన్న డిమాండ్లు రావడంతో అందుకనుగుణంగా కేబినెట్ సూచనప్రాయంగా అంగీకరించింది.ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ సడలింపుతోనే స్థానిక ఎన్నికలను నిర్వహించనున్నారు. మంత్రివర్గ వివరాలను రెవెన్యూ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి.. పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి మీడియాకు వెల్లడించారు.

సుప్రీంకోర్టు తీర్పు దరిమిలా..

స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టేను సవాల్ చేస్తూ దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టేసిన అంశంపై సుదీర్ఘంగా చర్చ జరిగినట్లు పొంగులేటి చెప్పారు. తీర్పు ప్రతిని పరిశీలించాకే దీనిపై ఒక ని ర్ణయం తీసుకోవాలని కేబినెట్ నిర్ణయించిందన్నారు. ఈలో గా న్యాయ నిపుణులు నివేదిక ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. స్థానిక ఎన్నికలకు సంబంధించి ఈనెల 23న మళ్లీ కేబినెట్ సమావేశం కావాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈలోగా బీసీ సంఘాలతో చర్చించి ప్రభుత్వం వచ్చే మంత్రివర్గంలో ఒక నిర్ణయం తీసుకుంటుందని మంత్రి వెల్లడించారు.

మెట్రోపై సీఎస్ అధ్యక్షతన అధికారుల కమిటీ..

మెట్రో రైలు విస్తరణ ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రివర్గం నిర్ణయించిందని పొంగులేటి చెప్పారు. రూ.36 వేల కోట్లతో మెట్రో 2ఏ, 2బీ విస్తరణకు అడ్డంకిగా మారిన మొదటి దశను పీపీపీ విధానంలో నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకునే విషయంపై మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చించిందన్నారు. మెట్రో రైలును ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకునే విషయంలో సాధ్యాసాధ్యాలు, అందులో ముడిపడి ఉన్న అంశాలన్నింటినీ లోతుగా అధ్యయ నం చేసేందుకు సీఎస్ అధ్యక్షతన ఉన్నతస్థాయి కమిటీని నియమించాలని నిర్ణయించామన్నారు.ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి, పురపాలక శాఖ కార్యదర్శి, న్యాయశాఖ కార్యదర్శి, మెట్రో రైలు ఎండీ, పట్టణ రవాణా సలహాదారుతో కమిటీ నియమించాలని మంత్రివర్గం నిర్ణయించిందన్నారు. ఇప్పటికే కేంద్రానికి సవివర నివేదిక అందించినా మొదటి దశకు అడ్డంకిగా కేంద్రం కొర్రీలు వేసిందని చెప్పారు. సీఎస్ అధ్యక్షతన కమిటీ తమ నివేదికను డిప్యూటీ సీఎం నేతృత్వంలోని కేబినెట్ సబ్ కమిటీకి అందిస్తుందన్నారు. కేబినెట్ సబ్ కమిటీ సిఫారసుల ఆధారంగా మెట్రోను ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకునే విషయంలో తుది నిర్ణయం తీసుకోవాలని మంత్రివర్గం తీర్మానించినట్లు చెప్పారు.

ప్రతీ గింజా కొంటాం..

ఈసారి వానాకాలంలో దాదాపు 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడానికి కేబినెట్ నిర్ణయించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కేవలం 50 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రం తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు సంకేతాలు ఇచ్చిందని, అయితే అదనంగా మరో 15 నుంచి 20 లక్షల మెట్రిక్ టన్ను లు తీసుకోవాలని హైకోర్టు నిర్ణయం తీసుకుందన్నారు. కేంద్రం అంగీకరించినా, అంగీకరించకోయినా ప్రభుత్వం ధాన్యం మొత్తం కొనుగోలు చేస్తామన్నారు. ఎస్ఎస్‌పీతోపాటు సన్నాలకు అదనంగా క్వింటాల్‌కు రూ. 500 బోనస్ చెల్లిస్తామన్నారు. వ్యవసాయ, రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ సంయుక్తంగా రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం సేకరణ చేయాలని నిర్ణయించామన్నారు.

శ్రీశైలం ఎలివేటెడ్ రహదారికి ఓకే..

మన్ననూరు నుంచి శ్రీశైలం వెళ్లడానికి నల్లమల్ల అటవీ ప్రాంతంలో హైలెవల్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 75 కి.మీకు రూ. 7500 కోట్ల వ్యయమవుతుందని, దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్మించడానికి మంత్రివర్గం ఆమోదించింది. ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్ పేట ఓఆర్ఆర్, ప్యారడైజ్ జంక్షన్ నుంచి డెయిరీ ఫాం రోడ్ వరకు నిర్మించే ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి రక్షణ శాఖ భూములు వినియోగించుకుంటున్నందున వారికి ప్రత్యామ్నాయంగా 435.08 ఎకరాల భూములను అప్పగిస్తూ కేబినెట్ తీర్మానం చేసింది.

మూడు కొత్త వ్యవసాయ కళాశాలలు

కొత్తగా మూడు వ్యవసాయ కళాశాలలు ఏర్పాటుకు మంత్రి మండలి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. హుజూర్‌నగర్, కొడంగల్, నిజామాబాద్‌లో వీటిని ఏర్పాటు చేస్తారు. నల్సార్ యూనివర్సిటీకి ఇప్పుడున్న చోట అదనంగా ఏడు ఎకరాల కేటాయించడానికి ఆమోదం తెలిపింది. నల్సార్ ప్రవేశాల్లో ప్రస్తుతం తెలంగాణ స్థానికులకు కేటాయించిన 25 శాతం సీట్ల కోటాను 50 శాతానికి పెంచాలని కేబినెట్ తీర్మానించింది.

రెండేళ్ల ఉత్సవాలకు కేబినెట్ కమిటీ

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రజా పాలన %-%ప్రజా విజయోత్సవాలను నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. డిసెంబర్ 1 నుంచి 9 వరకు ఉత్సవాలు నిర్వహిస్తుంది. ఉత్సవాల నిర్వహణ.. సంబంధిత ఏర్పాట్లపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు.

# భవిష్యత్తును మార్చేది సంస్కరణలే

మారుతున్న కాలానికి అనుగుణంగా.. సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు.జీఎస్టీ సంస్కరణలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ ప్రచారంలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లోని విజేతలు శుక్రవారం ముఖ్యమంత్రిని రాష్ట్ర సచివాలయంలో కలిశారు. 13 ఉమ్మడి జిల్లాలకు చెందిన 17 మంది విద్యార్థినీ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా విజేతలకు సీఎం చంద్రబాబు సర్టిఫికెట్లను అందించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన జీఎస్టీ సంస్కరణల వల్ల కలిగే ప్రయోజనాలను అర్థం చేసుకున్నారా..? అని వారిని సీఎం అడిగారు. నిత్యావసరాల్లోని చాలా వస్తువులు సున్నా శాతం, 5 శాతం స్లాబ్ పరిధిలోకి వస్తున్నాయని.. దీని వల్ల చాలా వరకు ధరలు తగ్గుతాయని విద్యార్థులు చెప్పారు. నాటిన కొంత కాలానికి చెట్టు ఫలాలు ఇస్తున్నట్టు... సంస్కరణలను ఇప్పుడు అమలు చేస్తే కొన్ని రోజుల తర్వాత ఆ ఫలితాలు ప్రజలకు అందుతాయని సీఎం వివరించారు. జీఎస్టీ వంటి సంస్కరణలను అర్థం చేసుకుని వాటిపై ఎస్సే రైటింగ్ కాంపిటీషన్లు, పెయింటింగ్, ఉపన్యాస పోటీల్లో పాల్గొనడం... వాటిల్లో విజేతలుగా నిలవడం అభినందించదగ్గ విషయమని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం నగరం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రఖ్యాత 'వాల్ స్ట్రీట్ జర్నల్' పత్రికలో విశాఖ నగరం పేరును ప్రస్తావించడంపై ఆయన తన సంతోషాన్ని పంచుకున్నారు. టెక్నాలజీ పెట్టుబడులకు విశాఖ గ్లోబల్ హబ్‌గా మారుతోందని చెప్పడానికి ఇదే నిదర్శనమని తెలిపారు.వివరాల్లోకి వెళితే, టెక్ దిగ్గజం గూగుల్ సుమారు 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో విశాఖపట్నంలో ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) డేటా హబ్‌ను ఏర్పాటు చేయనున్న విషయం తెలిసిందే. ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ వాల్ స్ట్రీట్ జర్నల్ ప్రచురించిన కథనంలో విశాఖ పేరు ప్రస్తావించింది. ఈ విషయాన్ని ఉటంకిస్తూ చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా స్పందించారు."అంతర్జాతీయ ప్రచురణ సంస్థ అయిన వాల్ స్ట్రీట్ జర్నల్‌లో విశాఖపట్నం పేరు, గూగుల్ డేటా హబ్ వివరాలు చూడటం చాలా ఆనందంగా ఉంది. టెక్నాలజీ పెట్టుబడుల విషయంలో విశాఖ నగరం ప్రపంచ పటంలో తనకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకుంటోంది. ఇంతకంటే సంతోషం ఏముంటుంది!" అని చంద్రబాబు తన పోస్టులో పేర్కొన్నారు.భవిష్యత్తును మార్చేది సంస్కరణలేనని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు. జీఎస్టీ సంస్కరణలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' ప్రచారంలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లోని విజేతలు శుక్రవారం ముఖ్యమంత్రిని రాష్ట్ర సచివాలయంలో కలిశారు. 13 ఉమ్మడి జిల్లాలకు చెందిన 17 మంది విద్యార్థినీ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. విజేతలకు సీఎం చంద్రబాబు సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన జీఎస్టీ సంస్కరణల వల్ల కలిగే ప్రయోజనాలను అర్థం చేసుకున్నారా..? అని వారిని సీఎం అడిగారు. నిత్యావసరాల్లోని చాలా వస్తువులు సున్నా శాతం, 5 శాతం స్లాబ్ పరిధిలోకి వస్తున్నాయని.. దీని వల్ల చాలా వరకు ధరలు తగ్గుతాయని విద్యార్థులు చెప్పారు. నాటిన కొంత కాలానికి చెట్టు ఫలాలు ఇస్తున్నట్టు... సంస్కరణలను ఇప్పుడు అమలు చేస్తే కొన్ని రోజుల తర్వాత ఆ ఫలితాలు ప్రజలకు అందుతాయని సీఎం వివరించారు. జీఎస్టీ వంటి సంస్కరణలను అర్థం చేసుకుని వాటిపై ఎస్సే రైటింగ్ కాంపిటీషన్లు, పెయింటింగ్, ఉపన్యాస పోటీల్లో పాల్గొనడం... వాటిల్లో విజేతలుగా నిలవడం అభినందించదగ్గ విషయమని ముఖ్యమంత్రి అన్నారు. జీఎస్టీ అంశాలపై విద్యార్థుల అవగాహన ప్రశంసనీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.నూతన కెమిస్ట్రీ ల్యాబ్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో శాంత బయోటెక్ ఎండీ వరప్రసాద్ రెడ్డి, హ్యూవెల్ కంపెనీ ఎండీ, సిబ్బంది పాల్గొన్నారు.

# గూగుల్‌తో ఆ మాట చెప్పిస్తే సన్మానం చేస్తాం

సోషల్ మీడియాల్లో విస్తృతంగా ప్రచారం చేసుకుంటోంది.వాస్తవానికి విరుద్ధంగా ఉన్న ఈ ప్రచారంపై క్లారిటీ ఇవ్వకపోగా.. గత వైఎస్సార్‌సీపీ పాలనపై, ఆ పార్టీ నేతలపై ఐటీ మంత్రి నారా లోకేష్ నిందలు వేస్తున్నారు. అయితే వాటికి మాజీ ఐటీ మంత్రి గుడివాడ అమర్నాథ్ కౌంటర్ ఇచ్చారు.గుడివాడ అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ.. "గూగుల్‌తో లక్షా 80 వేల ఉద్యోగాలు వస్తాయని అంటున్నారు కదా. ఆ మాట గూగుల్‌తోనే చెప్పించండి. కనీసం ఆ సంస్థతో ఓ అధికారికి ప్రెస్‌నోట్ అయిన రిలీజ్ చేయించండి. అది నిజమని తెలిస్తే మేమే సన్మానం చేస్తాం.. గూగుల్ డేటా సెంటర్ ఒప్పందం, ఉద్యోగాల కల్పన కోసం పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. లోకేష్ మీడియా ముఖంగా ప్రజల అనుమానాలకు సమాధానం చెపుతారు అని భావించాను. కానీ ఆ డేటా సెంటర్‌ను మా పార్టీ వ్యతిరేకిస్తున్నట్లు తప్పుడు ప్రచారం మొదలుపెట్టారు. దీనిని స్వాగతిస్తున్నట్లు తొలిరోజే వైఎస్సార్‌సీపీ చెప్పింది. అయితే.. గూగుల్ డేటా సెంటర్ వల్ల ఎంతమందికి ఉద్యోగాలు ఇస్తాయని, ఎంత రెవెన్యూ రాష్ట్రానికి వస్తుందని మాత్రం అడిగాం. అందులో తప్పేముంది? 1 గిగా వాట్ డేటా సెంటర్ ద్వారా గూగుల్ ఎంత మందికి ఉద్యోగాలు ఇస్తుంది?. గూగుల్ డేటా సెంటర్ వలన 200 మందికి ఉద్యోగాలు వస్తాయని ఈనాడు పేపర్ లో వచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా గూగుల్ డేటా సెంటర్ లో ఉన్న ఉద్యోగులు 1.88 మంది ఉద్యోగులు ఉన్నారు. కానీ మన రాష్ట్రంలో 1.88 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని టీడీపీ నేతలు చెపుతున్నారు. ఆ రెండింటికీ చాలా తేడా ఉంది కదా. అయినా ఉద్యోగాల గురించి లోకేష్, టీడీపీ నేతలు కాదు చెప్పాల్సింది. ఆ మాట ఆ సంస్థ చెప్పాలి.అసలు గూగుల్‌తో సమాధానం చెప్పించడానికి ఐటీ మంత్రికి వచ్చిన ఇబ్బంది ఏంటి?. అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పకుండా వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారు. నన్ను గుడ్డు అన్నా.. నేను లోకేష్‌ను పప్పు అన్నా.. రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం లేదు.ముందు ప్రజలకు ఉన్న అనుమానాలు నివృత్తి చేయాలి. మాయ మాటలతో కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేయొద్దు.కష్టపడి పోరాటం చేసి జగన్ ఆశీస్సులతో ఈ స్థాయికి వచ్చాను. ఎవరో డబ్బులు కడితే చదువుకోలేదు(లోకేష్‌ను ఉద్దేశించి..). విశాఖ నగరానికి ఏడాదికి ఐదు టీఎంసీల నీళ్లు అవసరం. గూగుల్ డేటా సెంటర్‌కు ఏడాదికి మూడు టీఎంసీల నీళు అవసరం, ఎలా సర్దుబాటు చేస్తారు?. డేటా సెంటర్ వలన ఒకటి నుంచి రెండు సెంటిగేడ్ ఉష్ణోగ్రత పెరుగుతుంది అని మేధావులు చెబుతున్నారు. దాని మీద ఏమైనా స్టడీ చేశారా?. ఒక రోజు మొత్తానికి విశాఖ నగరంకు ఎంత కరెంట్ అవసరమో, గూగుల్ డేటా సెంటర్ కు ఒక గంటకు అంత కరెంట్ అవసరం అవుతుంది.రామాయపట్నం, బందరు మూలపేట, భోగాపురం ఎయిర్ పోర్టు, గ్రీన్ ఎనర్జీ దగ్గర నేను నిలబడి మా హయంలో వచ్చింది అని చెప్పగలను.

# మెడికల్ కాలేజీలను పీపీపీతో చేస్తే తప్పేంటి?

మరోసారి స్పష్టం చేశారు. మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ అసత్య ప్రచారంతో రాద్ధాంతం చేస్తుందని మండిపడ్డారు. 33 యేళ్ల తరువాత మళ్లీ ప్రభుత్వానికి ఆ కళాశాలు చెందుతాయని.. మెడికల్ కళాశాలలు పూర్తి అయితే 1500 సీట్లు వస్తాయని.. ఇందులో 725 సీట్లు పూర్తిగా ఉచితమని ప్రకటించారు. ఎన్టీఆర్ వైద్య సేవల కింద కార్పొరేట్ ఆస్పత్రిలో వైద్యం అందిస్తున్నామన్నారు. మెడికల్ కళాశాలలను అందుబాటులోకి తెస్తే ప్రజలకు మంచి జరుగుతుందని వెల్లడించారు.కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేయాలనే అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రజలకు ప్రతి చోటా మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు మంత్రి. జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు ఏదో మాట్లాడుతూ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 108, 104లను ప్రైవేటు వ్యక్తులతో నడిపారని గుర్తుచేసిన మంత్రి.. మెడికల్ కళాశాలలను ప్రైవేటు పార్టనర్ షిప్‌తో చేస్తే తప్పేంటి అని ప్రశ్నించారు. అసెంబ్లీ కి రా చర్చిద్దాం అంటే వచ్చే ధైర్యం లేదని విమర్శించారు. రిషికొండలో వందల కోట్లు తో భవనాలు నిర్మించారని.. మరి ఈ మెడికల్ కళాశాలలు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు.ప్రజలు చదువకుండా యువత మేదో సంపత్తిని జగన్ నాశనం చేశారని మండిపడ్డారు. నర్సీపట్నంలో మెడికల్ కళశాలను జగన్ నిర్మించలేదని.. ఐదు వందల కోట్లు అయితే జగన్ ఖర్చు పెట్టింది ఇరవై కోట్లు మాత్రమే అని తెలిపారు. మెడికల్ కళాశాలకు ఆయన ఇచ్చే నిర్వచనం ఏమిటో జగన్‌కే అర్థం కాదంటూ దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాతే ఈ మెడికల్ కాలేజీల నిర్మాణ పనులు మొదలయ్యాయని పేర్కొన్నారు.ప్రజలను తక్కువ అంచనా చేసిన జగన్‌కు తగిన గుణపాఠం చెప్పారని.. అయినా ఇంకా పాత పద్ధతిలోనే జగన్ వెళుతున్నారని విమర్శించారు. సెల్ఫ్ ఫైనాన్స్ స్కీం తెచ్చింది జగనే అని.. ఇప్పుడు ఆయనే విమర్శిస్తున్నారని అన్నారు. బీజేపీ అధికార ప్రతినిధులపై గురుతర బాధ్యతలు ఉన్నాయన్నారు. ఏ అంశం మాట్లాడినా ఆ విషయంపై పరిజ్ఞానం పెంచుకోవాలని సూచించారు. ఆగ్రహం, ఆనందం, ఆవేదన అయినా మీడియా సమావేశాల్లో, సభల్లో ముఖంలో కూడా కనిపించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీ 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లుకు కట్టుబడి ఉన్నామని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం సంజీవరెడ్డి భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.9వ షెడ్యూల్ ప్రకారం బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టాలని కేంద్రాన్ని అడిగితే పట్టించుకోలేదని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి రాష్ట్రపతి ఆమోదానికి పంపించిన కూడా నెలల తరబడి బిల్లు గురించి పట్టించుకోవడం లేదని తెలిపారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీలో ధర్నా చేసిన కూడా కేంద్రం ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. బీసీల కోసం కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్ తీసుకొస్తుంటే బిజెపి కావాలని కాలయాపన చేస్తుందని అన్నారు. బీసీలకు వ్యతిరేకత అని ఆరోపించారు.

# బీజేపీ బీసీ బంద్‌లో పాల్గొనడం ఏంటి

బంద్ మద్దతు ఇవ్వాలని తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలను కల్వకుంట్ల కవిత కు బీసీ జేఏసీ చైర్మన్ ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు.ఈ నేపథ్యంలోనే కల్వకుంట్ల కవిత కీలక ప్రకటన చేశారు. బీసీల రిజర్వేషన్ల పెంపుపై మాట్లాడేందుకు కాంగ్రెస్ , బీజేపీ లకు ఏమాత్రం అర్హత లేదని కామెంట్ చేశారు తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులను ఆమోదించకుండా నెలల తరబడి పెండింగ్‌లో పెట్టిన బీజేపీ ఇప్పుడు బంద్‌లో పాల్గొనటం ఏంటని ప్రశ్నించారు. అంటే బీసీ రిజర్వేషన్ల బిల్లులు పాస్ చేసినట్లుగా భావించాలా అని అన్నారు. అసెంబ్లీ, కౌన్సిల్‌లో బిల్లులు పాస్ చేసి కేంద్రంపై కొట్లాడకుండా ఉత్తుత్తి జీవో ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తామే ముందుండి బంద్ చేయిస్తామంటోందని ఎద్దేవా చేశారు. రెండు జాతీయ పార్టీలు బీసీలను కలిసి వంచిస్తున్నాయి. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ముందుండి పోరాడుతున్న తెలంగాణ జాగృతి రేపు బీసీ జేఏసీ పిలుపునిచ్చిన బంద్‌కు సంపూర్ణ మద్దతునిస్తుందని కల్వకుంట్ల కవిత అన్నారు.బంద్ ఫర్ జస్టిస్ పేరుతో రేపు (అక్టోబర్ 18)వ తేదీన బీసీ సంఘాలు బంద్‌కి పిలుపునిచ్చాయి. బీసీ రిజర్వేషన్లు ఆమోదించాలంటూ బీసీ సంఘాల నేతలు ఆందోళన నిర్వహించనున్నారు. ఈ క్రమంలో బీసీల బంద్‌కు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మద్దతు తెలపాలని తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు. అయితే, ఆర్. కృష్ణయ్య లేఖపై స్పందించారు కవిత. బంద్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. బీసీల రిజర్వేషన్ల కోసం తాను పోరాడతానని ఉద్ఘాటించారు కవిత.తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులను ఆమోదించకుండా నెలల తరబడి పెండింగ్‌లో పెట్టిన బీజేపీ ఇప్పుడు బంద్‌లో పాల్గొంటోందని...



అంటే బీసీ రిజర్వేషన్ల బిల్లులు పాస్ చేసినట్లు భావించాలా..? అని ప్రశ్నించారు. అసెంబ్లీ, కౌన్సిల్‌లో బిల్లులు పాస్ చేసి కేంద్ర ప్రభుత్వంపై కొట్లాడకుండా ఉత్తుత్తి జీవో ఇచ్చిన కాంగ్రెస్ తామే ముందుండి బంద్ చేయిస్తామనడం హాస్యాస్పదంగా ఉందని కవిత విమర్శించారు.తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ ఆర్.కృష్ణయ్య అక్టోబర్ 18న 'బంద్ ఫర్ జస్టిస్' కోసం మద్దతు కోరగా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంపూర్ణ మద్దతు ప్రకటించారు.తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులను ఆమోదించకుండా నెలల తరబడి పెండింగ్‌లో పెట్టిన బీజేపీ ఇప్పుడు బంద్‌లో పాల్గొనడం హాస్యాస్పదంగా ఉందంటూ ఈ సందర్భంగా ఆమె ట్వీట్ చేశారు.

## దినేష్ కు ఎస్సై వినయ్ కుమార్ వేధింపులు..?

-లంచం అడుగుతున్నాడని సోషల్ మీడియాలో దినేష్ ఆరోపణ..?

-ఎస్సై నుండి కాపాడాలని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డిని కోరిన బాధితుడు దినేష్..?




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ అక్టోబర్ 17: (అఖండ భూమి న్యూస్)** ఆర్మూర్, ఎలాంటి సంబంధం లేకుండా ఎస్సై వినయ్ కుమార్ స్టేషన్కు పిలిపించి వేధింపులకు గురి చేస్తూ, లంచం అడుగుతున్నాడని బాధితుడు దినేష్ వీడియోను సోషల్ మీడియాలో పెట్టిన వీడియో వైరల్ కావడంతో ఎస్ఐను విఆర్ఓ అటాచ్ చేసినట్లు అలస్యంగా తెలిసింది. వివరాల్లోకి వెళితే మహారాష్ట్ర నుండి ఆర్మూర్ కు బతుకుదెరువు కోసం వచ్చి దినేష్, ఆకాష్ ఇద్దరు అన్నదమ్ములు పాత బస్టాండ్ లోపల టీ పాయింట్ పేరుతో హెూటల్ పెట్టుకొని జీవిస్తున్నారు. మైనర్ బాలుడిని హెూటల్లో పెట్టుకోవడంతో దినేష్ పై లేబర్ ఆఫీసర్ కేసు నమోదు చేశారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఎలాంటి సంబంధం లేకున్నా ఎస్సై వినయ్ కుమార్ తరచు పోలీస్ స్టేషన్కు పిలిపించి వేధింపులకు గురి చేస్తూ, బూతు మాటలు తిడుతూ, లంచం అడుగుతున్నాడని, నేను పేదవాన్ని నా దగ్గర డబ్బు లేదని చెప్పిన వినలేదని, ఎస్సై వినయ్ కుమార్ నుండి తనను కాపాడాలని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డికి మొర పెట్టుకుంటూ దినేష్ సెల్ఫీ వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టాడు అది వైరల్ కావడంతో అధికారులకు తెలిసి ఎస్సై వినయ్ కుమార్ ను వి ఆర్ కు అటాచ్ చేసినట్లు తెలిసింది. వేల్పూర్ పోలీస్ స్టేషన్ నుండి వచ్చిన వినయ్ కుమార్ 15 రోజుల్లో పే అవినీతి ఆరోపణలు ఎదుర్కొని వి ఆర్ కు అటాచ్ కావడం ఆర్మూర్ పట్టణంలో సంచలనం రేపింది.

## హిందూ ఆలయాల రక్షణపై ప్రభుత్వ వెంటనే స్పందించాలి..

పురాతన దేవాలయాల సంరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే సహించం

భక్తుల ఆవేదన వ్యక్తం..









**స్పెషల్ ఫోకస్ అమరావతి, అక్టోబర్ 17 (అఖండ భూమి):** రాష్ట్రవ్యాప్తంగా శిథిలావస్థలో ఉన్న పురాతన హిందూ ఆలయాల పరిస్థితిపై భక్తుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. కొన్నేళ్లుగా పునరుద్ధరణ లేకపోవడంతో దేవాలయాలు బీభత్స దృశ్యాలుగా మారుతున్నాయని వారు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఎండోమెంట్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో "పురావస్తు ఆలయాల గుర్తింపు కమిటీ"ని ఏర్పాటు చేసి, ఏ ఏ ప్రాంతాల్లో పురాతన దేవాలయాలు ఉన్నాయో సమగ్ర సర్వే నిర్వహించాలన్న డిమాండ్ ఉధృతమవుతోంది. భక్తుల అభిప్రాయం ప్రకారం, హిందూ ధర్మాన్ని కాపాడటం ప్రభుత్వ ప్రాధాన్యత కావాలని వారు స్పష్టం చేస్తున్నారు. గతంలో గుప్తనిధుల కోసం కొంతమంది దుర్మార్గులు ఆలయాలపై దాడులు చేసి, శిల్పాలు, రాతి విగ్రహాలను ధ్వంసం చేసిన ఘటనలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రభుత్వం ఈ నేపథ్యంలో కొత్త చట్టాలు రూపొందించి ఆలయాల రక్షణకు శక్తివంతమైన నిబంధనలు తీసుకురావాలన్న డిమాండ్ వినిపిస్తోంది. పురాతన ఆలయాల ప్రాముఖ్యతను పునరుద్ధరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అఖండ భూమి పిలుపునకు స్పందించాలని భక్తులు కోరుతున్నారు.

## బాలికల కు ఆరోగ్య భద్రత ముఖ్యం

డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వేణుగోపాల్



**గుంతకల్ అక్టోబర్ 17:** ప్రస్తుత పరిస్థితులలో బాలికలకు ఆరోగ్య భద్రత ముఖ్యం అని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వేణుగోపాల్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోనే ఉర్దూ మున్సిపల్ హైస్కూల్లో అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బాలికలకు ఆరోగ్యం భద్రత అనే అంశంపై ర్యాలీ నిర్వహించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వేణుగోపాల్ మాట్లాడుతూ ఈ రోజు బాలికల హక్కులు, వారి విద్య, ఆరోగ్యం, భద్రత సమాన అవకాశాలపై ప్రజల్లో అవగాహన కల్పించే లన్నారు. సమాజంలో బాలిక ఒక కుటుంబానికి వెలుగు, ఒక తరం అభివృద్ధికి మూలమని పేర్కొన్నారు. బాలికల విద్యలో, ఆరోగ్యంలో, అవకాశాలలో ఈ పరిస్థితి మారాలంటే మనమందరం కలసి కృషి చేయాలని తెలిపారు. ఇందుకు వైద్య ఆరోగ్య, విద్యా, మహిళా శిశు సంక్షేమ శాఖలతో కలిసి ఎన్నో ప్రచార అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ గ్రేస్ పద్మలత, వార్డు హెల్త్ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి భవనం ప్రారంభం.



**జి.మాడుగుల, అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల మండలం, పాలమామిడి గ్రామపంచాయతీ, కొక్కిరపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ భవనం శుక్రవారం ప్రారంభించారు. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా మంజూరు చేయబడిన 12 లక్షలవిలువ గల అంగన్వాడి భవనం సర్పంచ్ రామకృష్ణ, జడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి ప్రారంభించారు. ఈ యొక్క బిల్డింగు కోసం అనేక సందర్భాలలో జిల్లా కలెక్టర్ దృష్టికి, ఇటిడిఏ పీవో దృష్టికి, స్థానిక సర్పంచ్ రామకృష్ణ బిల్డింగ్ సమస్యను తీసుకొని వెళ్లడం ద్వారా, మంజూరు అయ్యిందని,అన్నారు , ఈ కార్యక్రమంలో సి. డి. పిఓ సిహెచ్ బాల చంద్ర మణిదేవి, సూపర్వైజర్, కే ఉమా, గ్రామీణ నీటిపారుదల శాఖ ఏఈ విజయ్ కుమార్, వైస్ సర్పంచ్, కే రామస్వామి, వార్డ్ మెంబర్, పీ మచ్చ రాజు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, మైనారిటీ అధ్యక్షులు, పాంగి ఆంధ్రయ్య, వైసీపీ యువజన నాయకుడు, ఎస్ ప్రశాంత్, అంగన్వాడి టీచర్స్, పీసా, ఉపాధ్యక్షుడు, వి. కృపారావు, పి బాబ్జి, వి. శరత్ , తదితరులు పాల్గొన్నారు.

## ఆలమూరు మండలాన్ని తూ.గో.జిల్లాలో కలపాలని ఎమ్మెల్యే బండారుకు వినతి పత్రం.



**ఆలమూరు, అక్టోబర్ 17( అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలాన్ని తూర్పుగోదావరి జిల్లాలో కలపాలని ఎమ్మెల్యే బండారుకు వినతి పత్రం అందజేత. జిల్లాల పునర్విభజనలో భాగంగా మార్పులు ,చేర్పులు చేసేందుకు ప్రభుత్వం నలుగురు మంత్రులతో ఉప సంఘం వేసి వినతి పత్రాలు స్వీకరించడం జరుగుతుందని, అందులో భాగంగా ఆలమూరు మండలాన్ని తూర్పుగోదావరి జిల్లాలో కలపాలని అఖిల పక్ష సభ్యులు శుక్రవారం రావులపాలెం నందు ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ నందు కొత్తపేట నియోజకవర్గం శాసనసభ్యులు బండారు సత్యానందరావు కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెఏసి సభ్యులు మధుసూదనరెడ్డి, కొప్పనాతి శ్రీనివాసరావు, కొండె రామకృష్ణ, సత్తిబాబు, చంద్రశేఖర్, రవిరాజు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అఖండ భూమి స్పెషల్ ఫోకస్







హిందూ దేవాలయాల ఆదాయం ప్రభుత్వ ఖజానాలోకి

ఇతర మతాలపై మౌనం ఎందుకు?

**అమరావతి అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్) :** రెండు తెలుగు రాష్ట్రాల్లో హిందూమతానికి సంబంధించిన ఆలయాల పరిస్థితిపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయాల హుండీలలో భక్తులు సమర్పించే నిధులు ప్రభుత్వం ఆధీనంలోని ఎండోమెంట్స్ శాఖ ద్వారా సేకరించబడి, ఆ డబ్బు సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పేరుతో ఇతర రంగాలకు మళ్లించడం పట్ల హిందూ సంస్థలు తీవ్రంగా విమర్శిస్తున్నాయి. ఇక మరోవైపు ముస్లింల మసీదులు, క్రిస్టియన్ చర్చిలు తమ మతపరమైన ఆదాయాన్ని పూర్తిగా తమ మతస్థులకే వినియోగిస్తున్నారనే అంశం కూడా భక్తుల దృష్టికి వస్తోంది. మసీదుల ద్వారా వచ్చే నిధులు పేద ముస్లింల సహాయానికి, విద్యా అభివృద్ధికి, మతపరమైన కార్యక్రమాలకు వినియోగమవుతుండగా ం చర్చిల ద్వారా వచ్చే విరాళాలు పాస్టర్లు, మతప్రచారం, కొత్త చర్చిల నిర్మాణం వంటి అంశాలకు వినియోగమవుతున్నాయిఈ నేపథ్యంలో హిందూ భక్తులు ప్రశ్నిస్తున్నారు ం "హిందువులే సమాజానికి పెద్ద భాగం అయినా, దేవాలయ ఆదాయం అందరికీ సమానంగా పంచుతామని చెప్పి ప్రభుత్వం తీసుకోవడం సరైనదా? మిగతా మతాల ఆదాయం మాత్రం వారి స్వాధీనంలో ఎందుకు ఉంటుంది?"

భక్తులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు: హిందూ దేవాలయాల ఆదాయం మీదే ఎందుకు నియంత్రణ? మత సమానత్వం పేరుతో ప్రభుత్వం నిజంగా అందరికీ సమానంగా వ్యవహరిస్తుందా? ఇతర మతాల ఆదాయ వనరులు ప్రభుత్వ పరిశీలనలోకి ఎందుకు రావు? ఎండోమెంట్స్ శాఖ ఆధీనంలో ఉన్న వేలు సంఖ్యలో దేవాలయాలు ఆర్థికంగా బలహీనమవుతుండగా, పలు ప్రాచీన ఆలయాలు మరమ్మతుల కోసం ఎదురుచూస్తున్నాయి. అయితే ఈ నిధులు తిరిగి ఆలయాల అభివృద్ధికి ఎంతవరకు వస్తున్నాయన్నది ప్రశ్నార్థకంగా మారింది.

భక్తుల డిమాండ్: దేవాలయాల ఆదాయం తిరిగి దేవాలయాల అభివృద్ధికే వినియోగించాలి. ప్రతి మతానికి ఒకే విధమైన ఆర్థిక పర్యవేక్షణ విధానం ఉండాలి. ఎండోమెంట్స్ శాఖ ఆదాయ వినియోగంపై పారదర్శక నివేదిక ఇవ్వాలి. ప్రభుత్వం ఈ అంశంపై స్పష్టత ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైందని హిందూ సంస్థలు చెబుతున్నాయి. మతపరమైన నిధుల వినియోగంలో "సమానత్వం %-% పారదర్శకత %-% బాధ్యత" అనే మూడు సూత్రాలు అమల్లోకి రాకపోతే, భక్తుల అసంతృప్తి మరింత పెరిగే అవకాశం ఉంది.

## ఆర్టీసీ బస్టాండ్ సమస్యపై రవి కుమార్ దీక్షకు మద్దతు...

బీఎస్పీ నాయకుడు గుత్తాల రమణ సంఘీభావం...

ప్రభుత్వాన్ని వెంటనే స్పందించాలని డిమాండ్



**ముమ్మిడివరం, అక్టోబర్ 17 (అఖండ భూమి):** ముమ్మిడివరం పోలమ్మ చెరువు వద్ద కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష ఏడో రోజుకు చేరింది. మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి చీకురుమెల్లి రవి కుమార్ చేపట్టిన ఈ దీక్షకు ప్రజల మద్దతు పెరుగుతోంది. ఈ సందర్భంగా బీఎస్పీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సీనియర్ నాయకుడు గుత్తాల రమణ శిబిరాన్ని సందర్శించి రవి కుమార్ కు సంఘీభావం తెలిపారు.

**"ప్రజా సమస్యల పట్ల రవి కుమార్ తపన ప్రశంసనీయం"**

ఈ సందర్భంగా మాట్లాడుతూ గుత్తాల రమణ తెలిపారు %-% "రవి కుమార్ ఎల్లప్పుడూ ప్రజల సమస్యల పరిష్కారానికే కృషి చేస్తారు. ఆయన ఎన్నో ప్రజా ఉద్యమాల్లో ముందుండి పోరాడి విజయాలు సాధించారు. ముమ్మిడివరం ఆర్టీసీ బస్టాండ్ లోకి బస్సులు అనుమతించాలని చేస్తున్న ఈ నిరాహార దీక్ష ప్రజా ప్రయోజనార్థమైంది. ప్రభుత్వం తక్షణమే స్పందించాలి" అని అన్నారు.

**వైస్సార్సీపీ నాయకులు కూడా సంఘీభావం**

దీక్షా శిబిరాన్ని ఈ సందర్భంగా ముమ్మిడివరం వైస్సార్సీపీ నాయకులు కాసి రామకృష్ణ సందర్శించి రవి కుమార్ కు మద్దతు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన చేస్తున్న పోరాటం పట్ల ప్రశంసలు కురిపించారు.

**ప్రభుత్వం స్పందించాలని ప్రజల డిమాండ్**

రిలే నిరాహార దీక్షను కొనసాగిస్తున్న రవి కుమార్ ఆరోగ్యం క్షీణిస్తున్న నేపథ్యంలో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని ముమ్మిడివరం బస్టాండ్ లోకి బస్సులు నడిపేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## తొగడుచెడు వెల్దుర్తి లింక్ రోడ్ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయి








ఇబ్బందుల్లో ప్రజల, ప్రయాణికులు...

తక్షణమే తారు రోడ్డు వేయించి పూర్తి చేయాలని డిమాండ్

**కృష్ణగిరి మండలం, అక్టోబర్ 17 (అఖండ భూమి):** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గంలోని కృష్ణగిరి మండలం తొగుడుచెడు గ్రామం నుండి వెల్దుర్తి జాతీయ రహదారి వరకు 3 కిలోమీటర్ల లింక్ రోడ్డు పునర్నిర్మాణ పనులు నెలలుగా నిలిచిపోయాయి. కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో నాబార్డ్ నిధులతో చేపట్టిన ఈ రహదారి నిర్మాణం, 09.07.2025 నాటికి పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు తారు రోడ్డు వేయకపోవడం స్థానిక ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారి తీసింది. ప్రభుత్వం ఆమోదించిన ప్రణాళిక ప్రకారం పబ్లిక్ రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (%ూ=×%) డివిజన్, కర్నూలు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆధ్వర్యంలో నాబార్డ్ ఆర్థిక సహాయంతో ఈ పనులు ప్రారంభమయ్యాయి. అయితే కాంట్రాక్టు సంస్థలు మెటల్ రోడ్ వేయడం వరకు మాత్రమే పని చేసి, తారు రోడ్డు పనులను మధ్యలోనే ఆపేశారు. దీంతో వర్షాకాలంలో రోడ్డు బురదమయమై, వాహనదారులు, విద్యార్థులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ ప్రజలు పలుమార్లు అధికారులను కోరినా స్పందన లేకపోవడం గమనార్హం.

**ఈ సందర్భంగా ప్రజల మాట్లాడుతూ...**

"ప్రతిరోజూ ఈ రోడ్డుపై ప్రయాణం కష్టమవుతోంది. పిల్లలు స్కూల్‌కి వెళ్లడం సైతం ప్రమాదకరం. అధికారులు తక్షణం తారు రోడ్డు వేయించాలి."

**శంకరయ్య, తొగుడుచెడు రైతు**

"పని పూర్తి కాలేదని మూడు నెలలుగా చెబుతున్నారు, కానీ ఎవరూ పట్టించుకోవడం లేదు."

ప్రజల డిమాండ్: నిలిచిపోయిన పనులను వెంటనే పునఃప్రారంభించాలి. తారు రోడ్డు వేయించి రవాణా సౌకర్యం కల్పించాలి. పనులపై ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పర్యవేక్షణ బలోపేతం చేయాలి.

అఖండ భూమి సూచన: ప్రభుత్వం, నాబార్డ్ అధికారులు ఈ రహదారి పనులపై తక్షణ చర్యలు తీసుకొని ప్రజల సమస్యను పరిష్కరించాలి. గ్రామీణ అభివృద్ధి పేరు మీద మొదలైన పనులు మధ్యలోనే ఆగిపోవడం ప్రజా నిధుల వృథా అవుతోంది. ప్రజల శ్రేయస్సు కోసం తక్షణ చర్య అవసరమని కోరుతుంది.

## రావులపాలెంలో నిర్వహించిన బీజేపీ మండల కమిటీ సమావేశం

పార్టీ సమావేశంలో ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్.

నూతన జీఎస్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్న నాయకులు.



**రావులపాలెం అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** స్వదేశి వస్తువులను కొనుగోలు చేసి స్వదేశీ ఉత్పత్తులనే ప్రోత్సహించాలని బీజేపీ నేతలు అన్నారు భారతీయ జనతా పార్టీ రావులపాలెం మండల అధ్యక్షులు కొవ్వూరి వెంకట కృష్ణారెడ్డి అధ్యక్షతనతో గురువారం నాడు ఆయన స్వగృహం వద్ద బీజేపీ మండల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు జిల్లా కార్యవర్గ సభ్యులు నాగిరెడ్డి స్వామి ముఖ్య అతిధిగా విచ్చేశారు మండలంలోని ఈతకోట గ్రామానికి చెందిన మండవిల్లి సతీష్ బీజేపీలో చేరారు ఆయనకు పార్టీ కండువా వేసి సాధారంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా నాగిరెడ్డి స్వామి.కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్. ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్ రావులపాలెం మండల కన్వీనర్లు గంద్రోతు వీరగోవిందరావు. మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో చేపట్టిన ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ ని ప్రజల్లోకి తీసుకెళ్ళలన్నారు దేశంలో తయారవుతున్న స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహిస్తే ఆ పరిశ్రమల అభివృద్ధి సాధిస్తాయని తద్వారా సమాజంలో అనేకమందికి ఉపాధి అవకాశాలు మెరుగుపడి ప్రతీ ఇంట స్వదేశీ ఇంటింటా స్వదేశీతో దేశం అభివృద్ధిపథంలో నడుస్తుందన్నారు కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జీఎస్టీ ఫలాలు ప్రతీ ఒక్కరికి అందాలంటే అవగాహనా అవసరమన్నారు జీఎస్టీ సంస్కరణలతో అన్ని రంగాలకు లబ్ధిచేకురేలా ఎన్డియే ప్రభుత్వం జీఎస్టీని తగ్గించిందన్నారు జీఎస్టీ 2.0 రాక ముందు వచ్చిన తర్వాత వస్తువుల ధరలను పరిశీలించాలన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా మాజీ అధ్యక్షురాలు నందం శ్రీలక్ష్మి. మండల ప్రధానకార్యదర్శి మంచిగంటి కృష్ణ. మద్దింశెట్టి శ్రీనివాస్. కంకటాల వెంకటరత్నం (నాని ). బోర్రా ఆంజనేయులు. బుజ్జి.శ్రీను. నాయకులు తదితరులు పాల్గొన్నారు


## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఎన్ హెచ్ ఎఫ్ఐ ఆధ్వర్యంలో నాతవరం మండల స్థాయి పోటీలకు అండర్ 14 అండర్ 17 నిర్వహించబడ్డాయి అండర్ 14 మరియు అండర్ 17 బాలురు విభాగంలో వాలీబాల్ కబడ్డీ కోకో బ్యాట్మెంటన్ సెస్ యోగ హార్లిటిక్స్ లో పోటీలు నిర్వహించబడ్డాయి ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు పిల్లల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని క్రీడల వల్ల విద్యార్థిని విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన విధానాలు ఏర్పడి ఇటు చదువు పట్ల అటు క్రీడలు పట్ల ఆసక్తికరంగా ఉండాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొల్ల గాని జెడ్పిటిసి కాపారపు అప్పలనరస మాజీ ఎంపీపీ పారుపల్లి కొండబాబు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొంద్రు మరిడియా స్కూల్ చైర్మన్ చిటికెల శ్రీను పైల పోతురాజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సత్యనారాయణ ఎంఈఓ 1 బ్రహ్మాజీ ఎంఈఓ 2 కామిరెడ్డి వరహాల బాబు ఎస్ జి ఎఫ్ ఐ మండల కో ఆర్డినేటర్ చిక్కాల సతీష్ వివిధ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# రావులపాలెంలో నిర్వహించిన శ్రీకృష్ణదేవరాయల 496వ వర్ధంతి వేడుకులు.







ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించిన పలువురు నాయకులు. అభిమానులు

శ్రీకృష్ణదేవరాయులవారి పాలన స్వర్ణయుగంమని కొనియాడినజి

కొత్తపేట ఎమ్మెల్యే బండారు.

తెలుగురైతు రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆకుల

**రావులపాలెం అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** విజయనగర సామ్రాజ్యాన్ని పరిపాలించిన మహా చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయుల వారి పాలన భారత చరిత్రలో స్వర్ణయుగంగా నిలిచిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.శుక్రవారం నాడు శ్రీకృష్ణదేవరాయుల 496వ వర్ధంతిని పురస్కరించుకుని రావులపాలెంలోని శ్రీకృష్ణ దేవరాయల కాపు కళ్యాణ మండపం వద్ద కాపు సంఘం అధ్యక్షులు నందం వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో రాయల వారి వర్ధంతి వేడుకలను నిర్వహించారు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు. తెలుగురైతు రాష్ట్ర ప్రధానకార్యదర్శి. టీడీపీ అనపర్తి నియోజకవర్గ. పరిశీలికులు ఆకుల రామకృష్ణ ముఖ్య అతిధులుగా విచ్చేసి మహారాజు శ్రీకృష్ణ దేవరాయల చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు. ఆకుల మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ప్రజల మన్ననలు పొందిన గొప్ప చక్రవర్తులలో శ్రీకృష్ణదేవరాయులు ఒకరన్నారు ఆయన పాలనలో ప్రజలు సుఖసంతోషాలతో జీవించారన్నారు రత్నాలు, వజ్రాలు బజార్లలో



రాశులుగా అమ్మేవారని చరిత్ర చెబుతుందని సత్యానందరావు. రామకృష్ణ కొనియాడారు తెలుగు భాష అభివృద్ధికి చేసిన సేవ చిరస్మరణీయమన్నారు తన పాలనతో స్వర్ణయుగాన్ని సృష్టించిన ఆయన మన అందరికీ ఆదర్శంమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోబూసి విష్ణు.సాధనాల సత్యనారాయణ.ఆకుల భీమేశ్వరరావు.చీకట్ల వెంకటేశ్వరరావు(సివిఆర్).సరిపెల్ల శ్రీనివాస్ రాజు.చిక్కాల సత్యప్రసాద్. గెడ్డం రాజ్ కుమార్.మెర్ల లక్ష్మీపతి. సాధనాల శ్రీనివాస్. మైగపులగురవయ్యనాయుడు.నందంకాశీవిశ్వనాథ్, పసుపులేటి రాధాకృష్ణ.విళ్ల రాము.గంద్రోతు దుర్గాసురేష్.రాచకొండ సతీష్.పలువురు పెద్దలు. తదితరులు పాల్గొన్నారు.

# ఆ వాయిస్ నాది కాదు... అది ఫేక్



- ఈ విషయంపై పోలీసులకు పిర్యాదు చేశా

- దర్యాప్తు చేస్తే నిజానిజాలు తెలుస్తాయి

- మద్యం వ్యాపారులతో నేను మీటింగ్ పెట్టినట్లు నిరూపించగలరా..?

- కేవలం టీడీపీ మీద కక్షతోనే నాపై భరత్ ఫేక్ ఆడియోలు... వీడియోలు

- గతంలోనూ పెద్ద నాయకుల ఫేక్ వీడియోలు ఇలాగె పెట్టారు

- నా ఎదుగుదలను చూసి ఓర్వలేక కుట్ర చేశారు

- చంద్రబాబు, లోకేష్ చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళు తున్నా

- స్పష్టం చేసిన నగర టిడిపి అధ్యక్షుడు మజ్జి రాంబాబు

**రాజమహేంద్రవరం అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** మద్యం వ్యాపారులతో మాట్లాడినట్లుగా వైరల్ అవుతున్న వాయిస్ తనది కాదని, అది ఫేక్ అని నగర టిడిపి అధ్యక్షుడు మజ్జి రాంబాబు స్పష్టంచేసారు. ఈమధ్య ఏ ఐ తో నకిలీ వీడియోలు, వాయిస్ లు సృష్టిస్తున్నట్లు చూస్తున్నామని ఇది కూడా అలాంటిదేనని ఆయన అన్నారు. దీనిపై పోలీసులకు పిర్యాదు చేశానన్నారు. స్థానిక పాతసోమాలమ్మ పుంత రోడ్డులోని శ్రీకన్య ఇన్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దర్యాప్తు చేస్తే వాస్తవాలు తెలుస్తాయన్నారు. మద్యం వ్యాపారులతో తాను మీటింగ్ పెట్టినట్లు నిరూపించాలని సవాల్ చేసారు. తనకు లిక్కర్ షాపులు లేవని, మద్యం వ్యాపారులతో మాట్లాడాల్సిన అవసరం లేదని, కేవలం తన ఎదుగుదలను చూసి ఓర్వలేక అడ్డుకోడానికే మాజీ ఎంపీ భరత్ ఫేక్ వీడియోలు, వాయిస్ లు చూపిస్తున్నారని, ఖబడ్దార్ భరత్ అని మజ్జి రాంబాబు అన్నారు. గతంలో కూడా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరిని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు తిట్టినట్లు ఒక ఫేక్ ఆడియోను భరత్ సృష్టించారని, ఆయనకు ఇలాంటివి అలవాటేనని రాంబాబు అన్నారు. తనకు మద్యం షాపులు లేవని, ఉన్నట్లు నిరూపిస్తే రాసిస్తానని ఆయన ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి టీఏసుకెళు_న్నానని, ఎమ్మెల్యే వాసు, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు అలాగే టీడీపీలోని అందరి నాయకులతో తనకు సత్సంబంధాలు ఉన్నాయని ఆయన చెప్పారు. నగరంలో బలమైన్ సామాజిక వర్గంగా ఉన్న తూర్పు కాపు సంఘం కార్యదర్శిగా చాలా ఏళ్ళు పనిచేసి, ఇపుడు అధ్యక్షుడిగా ఉన్నానని, ఎక్కడా తప్పు చేయలేదని మజ్జి రాంబాబు అన్నారు. ఇయ్యపు కూర్మారావు, రౌతు సూర్యప్రకాశరావు వంటివాళ్ళు ఉల్లిపాయల వ్యాపారం చేసి ఎదిగారని, తాను కూడా అదే వ్యాపారం చేస్తున్నానని అన్నారు. ఈ వ్యాపారాన్ని కించపరిచేలా మాట్లాడ్డం భరత్ కి తగదన్నారు. బహుశా వైసిపి సిటీ ప్రెసిడెంట్ గా భరత్ ఉండడం, అందుకు సమానమైన టిడిపి నగర అధ్యక్షుడిగా తాను ఉండడంతో తట్టుకోలేక కుట్ర చేసినట్లు ఉందని ఆయన వ్యాఖ్యానించారు. నా వెనుక ఎవరో ఉన్నారని చెప్పడం చూస్తుంటే మొత్తం టిడిపి మీద కక్షతోనే భరత్ అభియోగం చేస్తున్నట్లు అర్ధం అవుతోందని రాంబాబు అన్నారు. కావాలని కొంతమందిని కోవర్టులుగా కూటమి పార్టీల్లోకి పంపించి పబ్బం గడుపుకోవాలని భరత్ చూస్తున్నారని ఆయన ఆరోపించారు. గతంలో ప్రతిపక్షం అంటే హుందాగా ఉండేదని ఆయన సోదాహరణంగా ప్రస్తావించారు. మీడియా సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దాస్యం ప్రసాద్, ఈతలపాటి రవి, బొర్రా చిన్ని, సలాది ఆనంద్, బంగారు నాగేశ్వరరావు, యర్రంశెట్టి రాజ్ కుమార్, ఆదారి లక్ష్మీ నారాయణ, దుద్దేటి నాగేంద్ర, కడియాల వాసు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ చట్టాలపై దాడిం నాన్ ట్రైబల్స్‌కి డీ-నమూనా పట్టాలు అన్యాయం!

అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆదివాసీ హక్కులు దెబ్బతింటున్నాయి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను ఆగ్రహం






**రంపచోడవరంనియోజకవర్గం, అఅక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ చట్టాలను పక్కనబెట్టి నాన్ ట్రైబల్స్‌కి డీ-నమూనా పట్టాలు జారీ చేయడం రాజ్యాంగ విరుద్ధమని, ఇది ఆదివాసీ హక్కులపై నేరుగా దాడి చేయడమేనని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు అడ్డతీగల మండలం డి.భీమవరం గ్రామంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామస్థుల సమస్యలను తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ ం "ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న చట్టాలను ఉల్లంఘిస్తూ నాన్ ట్రైబల్స్‌కి భూములపై హక్కులు ఇచ్చే విధంగా డీ-నమూనా పట్టాలు జారీ చేయడం పూర్తి చట్టవిరుద్ధం. ఈ చర్యలకు పాల్పడిన అధికారులు, అలాగే ఈ పట్టాలు పొందిన నాన్ ట్రైబల్స్‌పై ప్రభుత్వం క్రిమినల్ కేసులు నమోదు చేయాలి" అని డిమాండ్ చేశారు. డి.భీమవరం గ్రామంలో కొంతమంది నాన్ ట్రైబల్స్ బయట ప్రాంతాల నుండి వచ్చి తప్పుడు పద్ధతుల్లో భూములను ఆక్రమించుకొని డీ-నమూనా పట్టాలు పొందారని ఆయన ఆరోపించారు. దీనిపై అధికారులు తక్షణ చర్యలు తీసుకొని ఆ పట్టాలను రద్దు చేయాలని ఆయన స్పష్టం చేశారు. అదే గ్రామంలో మెట్టగుంపు ప్రాంతానికి వెళ్ళే సీసీ రోడ్డు నిర్మాణం కూడా నాన్ ట్రైబల్స్ అడ్డంకుల వలన మధ్యలో ఆగిపోయిందని ఆయన తెలిపారు. "ఇంకా 120 మీటర్ల సీసీ రోడ్డు మాత్రమే పోస్తే మెయిన్ రోడ్‌కి కనెక్ట్ అవుతుంది. ప్రజలు ప్రస్తుతం అర కిలోమీటరు చుట్టు తిరిగి రావాల్సి వస్తోంది. దీనిపై ఐటీడీఏ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసి, సర్వేలు పూర్తయినప్పటికీ పని నిలిచిపోయింది. అధికారులు వెంటనే ఆ డీ-నమూనా పట్టాలను రద్దు చేసి, ప్రజా ప్రయోజనాల కోసం రోడ్డును పూర్తి చేయాలి" అని ఆయన డిమాండ్ చేశారు. కుంజా శ్రీను ఈ సందర్భంగా ఆదివాసీలను ఉద్దేశించి మాట్లాడుతూ "ప్రతి ఆదివాసి తన హక్కులను, చట్టాలను తెలుసుకోవాలి. తెలియకపోతే హక్కులు కాపాడుకోలేం. ఏజెన్సీ ప్రాంతాల్లోకి నాన్ ట్రైబల్స్ వలసలను అడ్డుకోవాలంటే మనమంతా ఐక్యంగా ఉద్యమించాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షుడు మోడిద నూకరాజు, డివిజన్ కోఆర్డినేటర్ పీట ప్రసాద్, మండల నాయకులు ముళ్ల పురుషోత్తం రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాణాసంచా విక్రయాలకు అనుమతులు తప్పనిసరి

కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు వెల్లడి



**కొయ్యూరు అల్లూరి జిల్లా అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** దీపావళి పండుగ నేపథ్యంలో భానా సంఖ్య విక్రయాలు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. అనుమతులు తీసుకోకుండా అక్రమంగా బాణాసంచా విక్రయాలకు పాల్పడినట్లయితే అటువంటి వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీపావళి పండుగ నేపథ్యంలో భద్రతా దృశ్య ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలతో భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని వెల్లడించారు. బాణాసంచా విక్రయదారులు ముందుగానే అనుమతులు తీసుకున్నట్లయితే ఎటువంటి ఇబ్బందులు చట్టపరంగా ఎదుర్కోకుండా విక్రయాలు జరుపుకునే వీలు ఉంటుందని సీఐ శ్రీనివాసరావు స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు

## రంపచోడవరం డివిజన్‌లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను రేపటి నుండి పర్యటన ఆదివాసీ సమస్యలపై సమీక్షకు సిద్ధం



**రంపచోడవరంనియోజకవర్గం, అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రేపటి నుండి రంపచోడవరం డివిజన్ పరిధిలో రాష్ట్ర ఆదివాసి సంక్షేమ పరిషత్ ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను విస్తృత పర్యటన చేపట్టనున్నారు. ఈ విషయాన్ని డివిజన్ కోఆర్డినేటర్ పీట ప్రసాద్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాన కార్యదర్శి ఏజెన్సీ ప్రాంతంలోని 7 మండలాల్లో పర్యటించి, అక్కడి ఆదివాసీల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోనున్నారు. భూవివాదాలు, నాన్%-%ట్రైబల్స్ వేధింపులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు లోపాలు వంటి అంశాలను సమీక్షించనున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా అనేక చట్టాలు పూర్తిగా అమలు కాకపోవడంపై ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు పీట ప్రసాద్ తెలిపారు. అదేవిధంగా పర్యటన సందర్భంగా ప్రజలతో నేరుగా సంభాషించి, ఆదివాసి హక్కుల రక్షణ, భూసమస్యల పరిష్కారం, మరియు సంక్షేమ కార్యక్రమాల మెరుగుదలపై సూచనలు సేకరించనున్నారు. రంపచోడవరం డివిజన్ పరిధిలో పనిచేస్తున్న ఆదివాసి సంక్షేమ పరిషత్ కార్యకర్తలు అందరూ పర్యటనకు సంబంధించి సిద్ధంగా ఉండాలని పీట ప్రసాద్ పిలుపునిచ్చారు. పీట ప్రసాద్ డివిజన్ కోఆర్డినేటర్, ఆదివాసి సంక్షేమ పరిషత్

## బాలికల రక్షణ అందరి బాధ్యత.



**జి.మాడుగుల, అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సీడీపీవో కె.బాలచంద్ర మణి దేవి అన్నారు. జి.మాడుగుల వెలుగు కార్యాలయంలో బాలికల హక్కుల పరిరక్షణ పై శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల్య వివాహాలు నిర్మూలనకు అందరూ కృషి చేయాలన్నారు. పిల్లలపై లైంగిక వేధింపులు అపాలన్నారు. బాల కార్మికులు, మానవ అక్రమ రవాణా, మాదక ద్రవ్యాలు, బాలల న్యాయ చట్టం, ఫోక్సో చట్టం, లేబర్ చట్టాలపై అవగాహన కల్పించారు. చట్టాలపై గ్రామాల్లో వెళ్లి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అప్పలరాజు, తహసీల్దార్, రాజ్ కుమార్, ఎస్సై షణ్ముఖరావు ఆర్ బ్ల్యూ ఎస్, జే ఈ ఈ విజయ్ కుమార్, ఎంఈఓ-2 వెంకటరమణ మూర్తి, కూటమి నాయకులు సోమేలి చిట్టిబాబు, శ్రీనివాస్, చిన్నకొండబాబు, కొండలరావు, వెంకటరావు, పిన్నరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## దూపాడులో బాలికల గురుకుల పాఠశాలలో మరమ్మత్తులు పరిశుభ్రత





**త్రిపురాంతకం అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలం దుపాడు గ్రామంలో మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఏరిక్షన్ బాబు ఆదేశాల మేరకు గురుకుల పాఠశాలలో మరమ్మత్తులు రిపేరింగ్ పరిశుభ్రత చేశారు.దూపాడు గ్రామంలోని బాలికల గురుకుల పాఠశాలలో కొన్నిరోజులుగా నిరూపయోగంగా ఉన్నటువంటి మరుగుదొడ్లకు దూపాడు గ్రామ పంచాయత్ సర్పంచ్ ఎనిబేర అనూష డీసీఓ జయ మరియు ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో మరమ్మత్తులు, పరిశుభ్రత చేపించివాడుకలోకి తీసుకురావడం జరిగింది అన్నారు.

## యల్లమిల్లి హై స్కూల్ గ్రౌండ్ సొంత నిధులతో అభివృద్ధి చేసిన సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ (యల్లమిల్లి సీఎం)



**కాకినాడ జిల్లా గండేపల్లి అక్టోబర్ 17:** గండేపల్లి మండలం యల్లమిల్లి గ్రామంలో హై స్కూల్ ప్లేగ్రౌండ్ పిల్లలు ఆడుకోవడానికి అనువుగా లేకపోవడంతో ఆ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ (యల్లమిల్లి సీఎం) సొంత నిధులు 20 వేల రూపాయలు ఖర్చుపెట్టి ఆట స్థలాన్ని అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు ఆటలాడుకుంటూ శరీరాన్ని దృఢంగా చేసుకుని వారి ఆరోగ్యం కాపాడుకోవడమే కాకుండా స్పోర్ట్స్ లో ఈ మండలం లో విజయాలు సాధిస్తూ ఈ గ్రామానికి మంచి పేరు తీసుకొస్తారని ఈ కార్యక్రమం చేపట్టానని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో దేవిశెట్టి బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ మేధావుల విభాగం మండల అధ్యక్షులుగా పైల పోతురాజు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మేధావుల విభాగం అధ్యక్షులుగా పైల పోతురాజుని నియమిస్తూ వైసిపి కేంద్ర కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ చేయడమైనది ఈ సందర్భంగా పోతురాజు మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతను నాకు ఇచ్చిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఉమా శంకర్ గణేష్ ఆదేశాల మేరకు పార్టీని మరింత బలోపేతం చేయడానికి నా వంతు కృషి చేస్తానని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని నాకు ఈ బాధ్యతలు అప్పజెప్పి నందుకు నియోజకవర్గంలో గల పార్టీ సీనియర్ నాయకులకు కార్యకర్తలకు మహిళా కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు

## పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయండి!

ఐటీడీఏ,పిఓ వినతి పత్రం ఇచ్చిన గ్రామస్తులు!!



**అనంతగిరి, అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** అనంతగిరి మండలం జీనబాడు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల(బాలికల)లో పదవ తరగతి పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలని పంచాయతీ టిడిపి అధ్యక్షులు గండి సురేష్ ఆధ్వర్యంలో స్థానిక టిడిపి లీడర్స్, ఎస్ఎంసి సభ్యులు శుక్రవారం ఐటీడీఏ,పిఓని కలసి వినతి పత్రం అందించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మండలంలో మారుమూల పినకోట, జీనబాడు పాఠశాలలో సుమారు 150 పైబడి పదవ తరగతి విద్యార్థులు ఉన్నారన్నారు, ప్రతి సంవత్సరం ఈ రెండు స్కూల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు సుమారు100 కి.మీ దూరంలో ఉన్న శివలింగపురం ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాలలో పబ్లిక్ పరీక్షలు హాజరు అవుతున్నారని తెలిపారు, పరీక్షల సమయంలో అక్కడున్న 15 రోజుల్లో వసతి సౌకర్యాలు అందగా అనేక నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు, అలాగే విద్యార్థినిలు మరి ఎక్కువగా అనేక ఇబ్బందులు పడుతున్నట్టు వారు తెలిపారు, సంబంధించిన అధికారులు జీనబాడు బాలికల పాఠశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పాగి దేముడు,ఎస్ఎంసి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా హాస్పిటల్ లో 50 మందికి పైగా సిపిఆర్ శిక్షణ




**యర్రగొండపాలెం అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** అత్యవసర వైద్య సేవలను మెరుగుపరచడానికి చేపట్టిన ఒక ఉత్తేజకరమైన చర్యగా, డాక్టర్. యాదిద్యా శుక్రవారం ఏరియా హాస్పిటల్ 50 మందికి పైగా సిబ్బందికి తీవ్రమైన సిపిఆర్ శిక్షణ కార్యక్రమాన్ని అందించారు. ఈ సెషన్ డాక్టర్లు, నర్సులు, ప్యారామెడిక్స్, అంబులెన్స్ డ్రైవర్లను లక్ష్యంగా చేసుకుని, విమర్శనాత్మక పరిస్థితులను నిర్వహించడంలో వారి సామర్థ్యాలను బలోపేతం చేయడానికి ఉద్దేశించబడింది. కార్డియోపల్మోనరీ రీససిటేషన్ (సిపిఆర్) అనేది హృదయ స్థిరాంకురణ సందర్భాలలో అమలు చేయబడే కీలకమైన జీవన రక్షక సాంకేతికత. ఇది శరీరంలో రక్త ప్రవాహం ఆక్సిజనేషన్‌ను పునరుద్ధరించడానికి రిథమిక్ చెస్ట్ కంప్రెషన్లు రక్షణాత్మక శ్వాసలను కలిగి ఉంటుంది. వృత్తిపరమైన సహాయం చేరే వరకు ముఖ్యమైన నిమిషాలలో తక్కువ సమయంలో సిపిఆర్ జీవన రేట్లను గణనీయంగా పెంచగలదు. ఈ శిక్షణ మానికిన్‌లతో ఆచరణాత్మక అభ్యాసం, అంతర్జాతీయ సంస్థల నుండి తాజా మార్గదర్శకాలు, వాస్తవ జీవిత అత్యవసర పరిస్థితులను అనుకరించే సనారియోలను కవర్ చేసింది సూపరింటెండెంట్, సిబ్బంది అభివృద్ధి రోగి భద్రతకు తన అంకితభావానికి ప్రసిద్ధి చెందిన వ్యక్తి, ఈ కార్యక్రమాన్ను వ్యక్తిగతంగా పర్యవేక్షించారు. నిరంతర విద్యకు అతని ఉత్సాహం, బాగా శిక్షణ పొందిన బృందం ప్రభావవంతమైన ఆరోగ్య సంరక్షణకు మూలస్తంభమనే లోతైన విశ్వాసం నుండి ఉద్భవిస్తుంది. సామర్థ్యాలతో సాధికారం చేయడం కేవలం బాధ్యత మాత్రమే కాదు, మా సమాజంలో జీవితాలను కాపాడటానికి ఒక కట్టుబాటు అని పేర్కొన్నారు. భాగస్వాములు శిక్షణ యొక్క ఆచరణాత్మక సంభాషణాత్మక స్వభావానికి కృతజ్ఞతను వ్యక్తం చేశారు, ఇది రోజువారీ కార్యకలాపాలు అత్యవసర ప్రశస్తతపై నేరుగా ప్రభావం చూపుతుందని వారు నమ్ముతున్నారు. ఈవెంట్ హాస్పిటల్ యొక్క మెడికల్ శిక్షణ కమ్యూనిటీ హెల్త్ సర్వీసెస్‌లో ఉన్ని ఉన్నత మానకాలను నిర్వహించడానికి కొనసాగుతున్న ప్రయత్నాలను హైలైట్ చేస్తుంది.

## ఉద్యాన పంటల సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతు శిక్షణ కార్యక్రమం





**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలంలో గుర్రంపాలెం గ్రామ పంచాయతీలోని బలభద్రపురం గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మామిడి, జీడీ మామిడి, కూరగాయల సాగులో యాజమాన్య పద్ధతులపై మండల ఉద్యాన అధికారిని ఎ.శ్రీ వల్లి ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో క్రిషి విజ్ఞాన కేంద్రం కలవచర్ల శాస్త్రవేత ఎన్.వి. రఘునందన్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జీడీ మామిడి, మామిడిలో సమగ్ర ఎరువుల యాజమాన్యం, కత్తిరింపులు, సమగ్ర సస్యరక్షణ వంటి చర్యలు చెప్పట్టినట్లయితే నాణ్యమైన పంట దిగుబడులు పొందవచ్చనితెలిపారు.ముఖ్యంగా జీడిమామిడిలో ఎరువుల యాజమాన్యం గురించి మాట్లాడుతూ పశువుల ఎరువు 50 కేజీలు, యూరియా 1.1 కేజీ,సూపర్ 800 గ్రాములు,పోటాష్ 600 గ్రాములు మొక్కకి అక్టోబర్ నుండి నవంబర్ మధ్యలో వేసుకోవాలని సూచించారు. వీటితో పాటు సూక్ష్మ పోషకాలైన ఐరన్ 250 గ్రాములు ఒక ఎకరానికి చిగురుపూత వచ్చే దశల్లో రెండు దఫాలుగా వేసుకోవాలని సూచించడం జరిగింది.చీడ పీడలైన "టీ" దోమ నివారణకు లామ్డా సైహలోత్రిన్ 2%ఎత్రీ% / లీటర్ మరియు తాయోమిథాక్సిన్ 0.5 %ఎత్రీ%/ లీటర్ చిగురు, పూత వచ్చే దశలో రెండు దఫలుగా పిచికారీ చెయ్యాలి అని అన్నారు. ఈ కార్యక్రంలో అనంతరం తోటల పరిశీలన చేసి ఎరువులు, కొమ్మల కత్తిరింపులు ఏ విధంగా చేయ్యాలో తెలియచేసారు. మామిడిలో తేనెమంచు పురుగు, పండు ఈగ, భూజు, పక్షి కన్ను తెగులు వివిధ పూత దశలో చేపట్టవలసిన నివారణ చర్యలు వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరోతి కృష్ణ, ఎర్ర పరమేశ్వరరావు, కట్టమూరి రామకృష్ణ ,రైతులు, ఉద్యాన సహాయకులు, పామ్ ఆయిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ

పుల్లలచెరువు వైయస్సార్సీపి టౌన్ అధ్యక్షులు కాసిం వలి



**పుల్లలచెరువు అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం ఎమ్మెల్యే శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు పుల్లలచెరువు వైఎస్ఆర్సిపి పుల్లల చెరువు టౌన్ అధ్యక్షుడు కాసిం వలి ఆధ్వర్యంలోపుల్లల చెరువులో పైగడ్డన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కోటి సంతకాల సేకరణకు పార్టీ శ్రేణులు నడుంబిగించాలని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, యర్రగొండపాలెం ఎమ్మెల్యే శ్రీ. తాటిపర్తి చంద్రశేఖర్ పిలుపు మేరకు. శుక్రవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పోస్టర్నువారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుల్లలచెరువు టౌన్ అధ్యక్షుడు కాసిం వలి మాట్లాడుతూ.. పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యాన్ని వైద్య విద్యను అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో వైఎస్ జగన్ 17 ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ కాలేజీల నిర్మాణాలను పూర్తి చేయలేక చంద్రబాబు ప్రభుత్వం పీపీపీ విధానంలో ప్రైవేట్పరం చేస్తూ వైద్యాన్ని పేదలకు దూరం చేసి కుట్ర చేస్తుందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ తీరును నిరసిస్తూ వైఎస్ఆర్సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు నేటి నుంచి 45 రోజుల పాటు విస్తృత కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అన్ని గ్రామాలు, వార్డుల్లో రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేసి సంతకాలు సేకరించాలని సూచించారు. పౌరసమాజంలో కీలక పాత్ర పోషిస్తున్న మేధావి వర్గాలు, ప్రజాసంఘాలు, వివిధ రాజకీయ పార్టీలను కలుపుకొని సంతకాలు సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పుల్లల చెరువు టౌన్ అధ్యక్షుడు కాసిం వలి . వైఎస్ఆర్సిపి నాయకులు షేక్ బాజీ. వివిధ పదవుల్లోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టడం సబబు కాదు

పత్రిక స్వేచ్ఛను హరించటం హేయమైన చర్య

ఏపీయూడబ్ల్యూజే జిల్లా మాజీ అధ్యక్షుడు షేక్ నూరుద్దీన్



**యర్రగొండపాలెం అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** జర్నలిస్టులపై పోలీసులు తప్పుడు కేసులు నమోదు చేసి ఇబ్బందులు పెట్టడం సరికాదని యర్రగొండపాలెం జర్నలిస్టుల ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ విగ్రహం వద్ద చేతులకు సంకెళ్లు వేసుకొని,నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే జిల్లా మాజీ అధ్యక్షుడు సీనియర్ పాత్రికేయులు షేక్ నూరుద్దీన్ మాట్లాడుతూ రాష్ట్రంలో కల్తీ మద్యంపై కథనాలు రాసారని సాక్షి దినపత్రిక సంపాదకులు దనుంజయ్ రెడ్డిని పోలీసులు వేధించటం పత్రిక స్వేచ్ఛను హరించటమే అన్నారు. ఇలా అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తే ప్రశ్నించే హక్కు లేకుండా పోతుందని అన్నారు. జర్నలిస్టులపై పోలీసుల వేధింపులు ఆపాలని,నమోదు చేసిన కేసులు వెంటనే వెత్తివేయాలని నినాదాలు చేశారు. అనంతరం ర్యాలీగా బయల్దేరి తహసీల్దార్ కార్యాలయంలో డిటి ఉప్పాలపాటి విజయ్ బాస్కర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విలేకరులు బాషా, సర్దార్,ఆయుబ్,బాబు,యంకోబు రావు,లాలూ,కొటేస్,ఏసోబు,శంకర్,శంకర్ నాయక్, శేషు,అనిల్,లక్ష్మీరెడ్డి,ఏసు బాబు తదితరులు పాల్గొన్నారు.

## చీటిపాట పేరుతో రెండు కోట్లు టోకరా



**యర్రగొండపాలెం అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని కొందరు చిరు వ్యాపారస్తులు,నిరుపేద కుటుంబానికి చెందిన వారు 50, నుంచి 100 మంది రోజువారి సంపాదనలో కొంత డబ్బులు పక్కన పెట్టుకొని నెల,నెల చీటి పాటలో డబ్బులు కట్టుకొని పూర్తయిన తర్వాత ఒకేసారి ఆ డబ్బులు ఏదో ఒక అక్కరకు వస్తుందని ఆలోచనతో పట్టణంలోని రెడ్డి నరసింహా అనే వ్యక్తి 10 లక్షలు,5 లక్షల చీటి పాటలు వేశారు. దాదాపుగా ఒక్కొక్కరు 18,19 కంతులు వరకు కట్టారు. వారందరూ డబ్బులు తీసుకొని దాదాపుగా కోటి రూపాయలు పైనే దిగమింగి కనిపించకుండా కుటుంబంతో సహా ఊరు వదిలిపెట్టి వెళ్ళిపోయారు. బాధితులు ఎస్సై పి చౌడయ్యకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో నటుకుల నారాయణ, గోళ్ళ పూర్ణ, అయ్యప్ప, అచ్చమ్మ, ఆత్మరావు ఆటోమొబైల్స్, ఆత్మ టిఫిన్ సెంటర్, స్వామి, నాగలింగం, పుల్లారావు, ప్రసాద్,బాలు నాయక్, వెంకట్, కొండారెడ్డి, బాధ్యతలు ఉన్నారు.

## పుల్లల చెరువులో గుంపులుగా సంచరిస్తున్న కుక్కలు, కోతులు

పంచాయతీ కార్యదర్శి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరారు.



**పుల్లల చెరువు అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువులో, కోతులు కుక్కలు. విచ్చలవిడిగా వీధుల్లో తిరుగుతూ ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. గుంపులు, గుంపులుగా తిరుగుతుండటంతో పిల్లలు, వృద్ధులు, మహిళలు వీధుల్లోకి రావాలంటేనే జంకుతున్నారు. ప్రజలు కర్ర చేత పట్టి నలుగురైదుగురు తోడుగా వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. అర్ధరాత్రి వేరే గ్రామాల నుంచి పుల్లల చెరువుకు వచ్చి ఇంటికి వెళ్లాలంటేనే భయపడాల్సి వస్తుంది. ముఖ్యంగా బస్టాండ్ పరిధిలో షాపుల వద్ద సరిగ్గా వ్యాపారం చేసుకునేందుకు కూడా భయపడుతున్నారు . షాపుల భయ్యాట కూరగాయలు గాని పండు గాని మిగతా కిరణ సరుకులు ఏదైనా బయట పెట్టాలన్న కాపాడుకోలేకపోతున్నామని పంచాయతీ కార్యదర్శు మీద కోపం వ్యక్తం చేస్తున్నారు. షాపుల పరిసర ప్రాంతాల్లో గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ప్రజలు ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి ఇప్పటికైనా దృష్టిలోకి తీసుకొని సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

**కోతుల బెడద తగ్గించాలంటే కొండముచ్చును తిప్పాలి**

పుల్లలచెరువు బస్టాండ్ పరిధిలో షాప్ ల వద్ద. వినుకొండ రోడ్డులో షాపుల వద్ద. యర్రగొండ పాలెం రోడ్డు లో షాప్ ల వద్ద. ఇల్లు చుట్టూ కొండముచ్చు తిప్పితే కోతులపోడు తగ్గుతుందని ప్రజలు పంచాయతీ కార్యదర్శినీ కోరడమైనది.

## మెగా డీఎస్సీలో ఎంపికైన టీచర్స్ తో సమావేశం.

మండలానికి 62మంది నూతన ఉపాధ్యాయులు.

గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యా అందించండి-

-కె.బాలాజీ, బిబి. నాగేశ్వరావు,(ఎంఈఓలు)





**అనంతగిరి, అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా చేపట్టిన 2025 మెగా డిఎస్సిలో ఎంపికైన నూతన అనంతగిరి మండలం అన్ని యాజ మాన్యాలు,అన్ని క్యాడర్ల ఉపాధ్యాయులతో అనంతగిరి మండలం విద్యాశాఖ అధికారి-1 కె బాలాజీ, విద్యాశాఖ అధికారి-2 బి.బి నాగేశ్వరరావు అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి-1 కె బాలాజీ మాట్లాడుతూ... నూతన ఉపాధ్యాయులను శుభాకాంక్షలు తెలియజేసారు. ఆదివాసి గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి, నిబద్ధత అంకితభావం కలిగి, చిత్తశుద్ధితో కలెక్టర్ ఆదేశానుసారం కనీస అభ్యాసన స్థాయిలను మెరుగుపరచడానికి, ప్రజల భాగస్వామ్యంతో పాఠశాల అభివృద్ధికి మనసుపెట్టి విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి-2 బి బి నాగేశ్వరరావు నూతన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ... భౌగోళికంగా అనంతగిరి మండలం అధిక విస్తీర్ణం కలిగిన మండలం కొండలు, కోనలు, గుట్టలు దాటి విధులు నిర్వహిం చాల్సిన పరిస్థితి,కాబట్టి సంపూర్ణమైనటువంటి బాధ్యత కలిగి ఆన్లైన్ అటెండెన్స్ పాఠశాల పరిధిలోనే క్యాప్చర్ చేసుకొని గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఆర్సి సిబ్బంది ఎస్ అచ్చిబాబు,బిఎస్ఎన్ పడాల్,కె రఘు,సిఆర్పిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అక్రమ లిక్కర్ వ్యాపారంలో టిడిపి నేతలు



-అక్రమ మద్యం వ్యాపారాన్ని రెగ్యులరైజ్ చేస్తున్న వైనం

-నగర టీడీపీ అధ్యక్షుడు మజ్జి రాంబాబుని చర్య తీసుకోవాలి

-ఎమ్మెల్యే వాసుని బర్తరఫ్ చేయాలి

-నకిలీ మద్యంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి

-ఎక్సైజ్ అధికారులు ప్రేమేయంపై కూడా విచారణ చేయాలి

-జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన అనంతరం మీడియాతో మాజీ ఎంపీ భరత్



రాజమహేంద్రవరం, అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్): అక్రమ లిక్కర్ వ్యాపారంలో రాజమండ్రి టిడిపి నేతల తీరును వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ ఎండగట్టారు. చర్యలకు డిమాండ్ చేసారు. ఈమేరకు శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ కార్యాలయానికి చేరుకొని, కొద్దిసేపు భైఠాయించారు. అనంతరం అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్ బిఎం మురళీకృష్ణకు రాజమండ్రిలో అక్రమ లిక్కర్ వ్యాపారంలో టిడిపి నేతల తీరుపై ఫిర్యాదు చేస్తూ, చర్యల కోసం వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా మాజీ ఎంపీ భరత్ మీడియాతో మాట్లాడుతూ రాజమండ్రిలో టిడిపి నేతల కనెక్షన్లతో మద్యం అక్రమంగా జరుగుతోందని అయన ఆరోపించారు. అక్రమ మద్యం వ్యాపారాన్ని రెగ్యులరైజ్ చేసే ప్రయత్నం చేస్తున్నారని భరత్ విమర్శించారు ఈ వ్యవహారంలో టిడిపి ఎమ్మెల్యేను భర్తరఫ్ చేయాలని సీఎం చంద్రబాబుకు డిమాండ్ చేసారు. మద్యం దుకాణదారులతో ఫోన్లో మాట్లాడిన నగర టిడిపి అధ్యక్షుడు మజ్జి రాంబాబు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఏ ఏ బ్రాండ్లకు ఎంతెంత వసూలు చేయాలో నిర్ణయించుకుంటున్నారు ఆ బ్రాండ్లు ఏంటో బయట పెట్టాలన్నారు. అక్రమ మద్యం వ్యాపారాన్ని లిమిటెడ్ కంపెనీగా మార్చేస్తున్నారని ఆయన విమర్శించారు. అక్రమాలకు బైలా రాసుకోవాలని అనుకోవడం దారుణమన్నారు. నకిలీ మద్యం తాగి జిఎస్ఎల్ ఆసుపత్రిలో ముగ్గురు యువకులు మృతి చెందారని, అందుకే రాజమండ్రిలో చలామణి అవుతున్న నకిలీ మద్యంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని భరత్ డిమాండ్ చేసారు. ఎక్సైజ్ అధికారులకు ఎన్ని కేసులు ఇవ్వాలో కూడా టిడిపి నేతల ఆధ్వర్యంలో సిండికేట్ నిర్ణయం చేస్తోందని ఆయన అన్నారు. అందుకే ఎక్సైజ్ అధికారులు ప్రేమేయంపై కూడా విచారణ చేయాలని భరత్ డిమాండ్ చేసారు

# కూటమి ప్రభుత్వంలో సజావుగా అభివృద్ధి, సంక్షేమం

- మున్సిపల్ కార్పొరేషన్ కి స్వచ్ఛ సర్వేక్షణ్ లో అవార్డు
- జలశక్తి అవార్డుతో పాటు రూ 2కోట్లు బహుమతి
- మొత్తంగా రూ 278కోట్ల అభివృద్ధి పనులు
- పారదర్శకంగా సి ఎస్ ఆర్ పనులు
- పేపర్ మిల్లు ఒప్పందంతో కార్మికులకు న్యాయం చేసాం
- జాప్యం లేకుండా ఎండోమెంట్ కమిటీల ఏర్పాటు
- సీఎం రిలీఫ్ ఫండ్ కింద 235మందికి రూ 2,66,54,188
- క్రైమ్ రేటు తగ్గించగలిగాం .. రౌడీ షీట్లు ఓపెన్ చేయించాం
- యాచకుల విషయంలో కూడా సర్వే చేయించాం
- ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వెల్లడి





**రాజమహేంద్రవరం అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమం సజావుగా జరుగుతున్నాయని, ముఖ్యంగా రాజమండ్రికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లో జాతీయ స్థాయిలో 19వ 19వ స్థానం, రాష్ట్రంలో రెండవ స్థానం లభించిందని గుర్తుచేసారు. స్థానిక హోటల్ జగదీశ్వరిలో శుక్రవారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ జలశక్తి అవార్డుతో పాటు రూ 2కోట్లు బహుమతి మున్సిపల్ కార్పొరేషన్ కి లభించిందని అన్నారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి కల్సి కట్టుగా చేస్తున్న అభివృద్ధి, పడుతున్న శ్రమకు తగిన ఫలితం కన్పిస్తోందని ఆయన అన్నారు. ముఖ్యంగా అభివృద్ధికి సంబంధించి గడిచిన ఏడాది కాలంగా నగరంలో 158కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిచేశామని, అలాగే 2025-26లో 120కోట్ల రూపాయల అంచనాతో పనులు చేపట్టాలని నిర్ణయించి, ఇందులో రూ 30కోట్ల పనులు నడుస్తున్నాయని ఎమ్మెల్యే వాసు వివరించారు. మొత్తం మీద కూటమి ప్రభుత్వం వచ్చాక నగరంలో 278కోట్ల రూపాయల పనులు అవుతున్నాయని చెప్పారు. ఎన్ కాప్ కింద వైస్సార్ సిపి హయాంలో నిర్లక్ష్యం కారణంగా కోటి రూపాయలు మాత్రమే రా గా,కూటమి వచ్చాక 11కోట్లు మంజూరు చేయించగలిగామని ఎమ్మెల్యే వాసు తెలిపారు. సిఎస్సార్ నిధుల పనులు పారదర్శకంగా చేస్తున్నామని, స్వయంగా తాను శ్రద్ధ తీసుకుని సిఎస్సార్ నిధులు అవకతవకలకు తావులేకుండా, వ్యక్తిగత ఎజెండా లేకుండా ఖర్చు చేస్తున్నట్లు ఎమ్మెల్యే వాసు చెప్పారు. 6.38కోట్ల రూపాయల సిఎస్సార్ నిధులు వెచ్చిస్తున్నామన్నారు. పేపరు మిల్లు కార్మికులకు యాజమాన్యంతో 15నెలల్లో అగ్రిమెంట్ చేయించి, కార్మికులకు న్యాయం చేసామన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ కింద 235మందికి రూ 2,66,54,188 ఇచ్చామని ఎమ్మెల్యే వాసు తెలిపారు. వైసిపి హయాంలో ఒక్కరికి కూడా సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఎన్నడూ లేనివిధంగా ఎలాంటి జాప్యం లేకుండా 14ఎండోమెంట్ కమిటీలకు గాను 8పూర్తిచేశామని, త్వరలో మిగిలిన నాలుగు కమిటీలు వేస్తామని చెప్పారు. క్రైమ్ రేటు తగ్గించామని, గడిచిన ఐదేళ్లలో కేవలం 114రౌడీషీట్లు ఓపెన్ చేస్తే, కూటమి ప్రభుత్వం వచ్చిన 15నెలల్లో 96రౌడీ షీట్స్ ఓపెన్ చేశామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. అసాంఘిక శక్తులు ఉండే అవకాశం ఉందన్న ఉద్దేశ్యంతో యాచకుల సర్వే కూడా చేయించే కార్యక్రమాన్ని చేపట్టిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ప్రజలందరికీ ఎమ్మెల్యే వాసు దీపావళి శు భాకాంక్షలు తెలిపారు. మీడియా సమావేశంలో ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, టీడీపీ నాయకులు కాశీ నవీన్ కుమార్, వర్రే శ్రీనివాసరావు, దొండపాటి సత్యం బాబు, ఉప్పులూరి జానకి రామయ్య, బుడ్డిగ రాధా, బుడ్డిగ రవి, కంటిపూడి శ్రీనివాస్, శెట్టి జగదీష్, కొయ్యల రమణ, మొకమాటి సత్యనారాయణ, తంగెళ్ళ బాబీ, కరగని వేణు, మహ్మద్ అస్లాం తదితరులు పాల్గొన్నారు.

# వినతుల పరిష్కారం వేగవంతం చేయాలి

సమస్యల పరిష్కారానికి అధికారుల చొరవ చూపించండి

పిజిఆర్ఎస్ కు 186 అర్జీలు

ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ పిఒ తిరుమణి శ్రీపూజ





**పాడేరు, అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 186 వినతులు వచ్చాయి. ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ , పాడేరు ఐటిడిఏ,పిఒ తిరుమణి శ్రీ పూజ, అసిస్టెంట్ కలెక్టర్ కె. సాహిత్, డిఆర్ఓ కె. పద్మలత, గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. లోకేశ్వరరావు సంయుక్తంగా వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు. అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి, అర్జీలు నేటికీ పరిష్కారం కాకపోయినా,ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి %వీవవనశీయిఎ.ఖజా.స్త్రశీజ.అఅ% (మీకోసం.డాట్.ఏపీ.డాట్ జివో వి.డాట్.ఇన్) వెబ్సైట్ ను సంప్రదించవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

**స్వీకరించిన ఫిర్యాదులు కొన్ని**

పాడేరు నియోజకవర్గం ఎం ఎల్ ఏ మత్స్యరాస విశ్వేశ్వర రాజు గారు జి.మాడుగుల మండలం కొరపల్లి పంచాయతీ లో గన్నెల్బ నుండి ఆగంపాడు వరకు , గన్నెల్బ నుండి ఆనర్బ వరకు , కిటుముల నుండి సంగులోయ వరకు , పెదజాగీరు పాఠశాల నుండి గ్రామ సర్పంచ్ ఇంటి వరకు కిటుముల ప్రధాన రోడ్ నుండి తోటలగొంది వరకు వయ్యంపల్లి ప్రధాన వీధి నందు బి టి రోడ్స్ మరియు సి సి రోడ్లు మంజూరు చేసి నిర్మాణం చేపట్టవలసిందిగా వినతి పత్రం అందించారు హుకుంపేట మండలం భీమవరం పంచాయతీ గుమండు గండు గ్రామం ఎన్. సన్నిబాబు సర్పంచ్ గ్రామంలో రోడ్డు మంజూరు కోరుతూ వినతి సమర్పించారు, పెదబయలు మండలం కుంతర్ల పంచాయతీ బోడ్డాపుట్టు గ్రామం యం. బాబుజీ గ్రామంలో రోడ్డు నిర్మాణం మరియు బొంగరం పంచాయతీ వంజుర్బ గ్రామంనకు జలజీవన్ మిషన్ ద్వారా మంచి నీటి సౌకర్యం కల్పించమని అర్జి పెట్టుకొన్నారు, అనంతగిరి మండలం కొండిబ పంచాయతీ కొండిబ గ్రామస్తురాలు కె. సత్యవతి వితంతు పింఛను మంజూరు కోరుతూ వినతి అందించారు, అనంతగిరి మండలం జీనబాడు పంచాయతీ జీనబాడు గ్రామంలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల నందు పరీక్ష కేంద్రం మంజూరు కోరుతూ గ్రామస్తులు జి . సురేష్,పి.దేముడు, బి. గంగరాజు వినతిపత్రం సమర్పించారు, ముంచింగిపుట్టు మండలం పెదగూడ పంచాయతీ సారథి గ్రామం పి. సత్యరావు,వి.ఆనందరావు, వి.నీలకంఠ%శీ% గ్రామం నందు అంగన్వాడీ భవన నిర్మాణం మంజూరు కోరుతూ దరఖాస్తు అందించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు పి.బి.కె పరిమళ, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ నంద్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఝాన్సీ రామ్ పడాల్, డ్వామా పిడి విద్యాసాగర్ , డిఆర్డిఏ పిడి వి మురళీ, సివిల్ సప్లై డి యం వి. మోహన్, రహదారులు భవనాల శాఖ ఈఈ బాల సుందర బాబు, గ్రామ వార్డ్ సచివాలయ నోడల్ ఆఫీసర్ పి ఎస్ కుమార్, డిపివో కె.పి. చంద్ర శేఖర్, జిల్లా ఖజానా శాఖాధికారి ప్రసాద్ బాబు,డివిజనల్ డెవలప్మెంట్ అధికారి ఎ .జయప్రకాష్ పలువురు తాహాసిల్దార్లు తదితరులు ఉన్నారు.

# రవాణా శాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం






**రాజమహేంద్రవరంటీ అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ఆర్ట్స్ కళాశాల నుంచి లాలా చెరువు వరకు జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై నిర్వహించిన అవగాహన ర్యాలినీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఏ ప్రభుత్వం అయిన పన్నులను పెంచడం తెలుసు గానీ, తగ్గించడం ఎక్కడ చూడలేదు. . పన్నులు తగ్గించాలని ధర్నాలు ఉద్యమాలు చేస్తే ఒకటి లేదా రెండు శాతం తగ్గించే సందర్భాలు మనం చూసాం.. . కానీ కూటమి ప్రభుత్వం 12 , 18 , 28 శాతం ఉన్న పన్నులను ఈ విధంగా తగ్గించడం భారత దేశ చరిత్రలో ఎప్పుడు జరగలేదన్నారు. ప్రభుత్వం రాబడి కోల్పోతున్నా, ప్రజలు ఆనందంగా ఉండాలనే ఆశయం కోసం ఇటువంటి చరిత్రాత్మక మైన నిర్ణయం తీసుకోవడం జరిగిందనీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. రవాణా రంగానికి చెందిన సరుకు రవాణా చేసే వాహనాలు , బస్సులు, మినీ బస్సులు పైన 10 శాతం పన్నులు తగ్గించడం జరిగింది. రైలు, మల్టీమోడల్ వాహనాల రవాణా పై, ట్రాక్టర్ల పై 7 శాతం తగ్గిందన్నారు. థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ పై కూడా ఏడు శాతం పన్నులు తగ్గించడం జరిగింది. ఇటువంటి కార్యక్రమాలు ఎప్పుడు చూసి ఉండలేదన్నారు. భవిష్యత్తులో ఏ ప్రభుత్వం లో చూడడం కూడా జరగదన్నారు. ఒకవేళ జరుగుతుంది.? అంటే అది ఒక్క కూటమి ప్రభుత్వం వల్ల మాత్రమే సాధ్యం అవుతుందని తెలిపారు. ప్రజా ప్రతినిధులతో కలిసి ఇంటింటి ప్రచారం ద్వారా నిత్యవసర వస్తువులు ధరల్లో తగ్గిన వాటి వివరాలు సంబంధించిన అవగాహన కల్పించడం జరుగుతోందని వెల్లడించారు. వాహనాలు ధరలు తగ్గించడం వలన అమ్మకాలు పెరగడం, ప్రజలకి, అన్ని వర్గాల ప్రజలకి ఇంత మొత్తం లో ప్రయోజనం చేకూరుతోందని రవాణా శాఖ ద్వారా ప్రజలకి జరిగిన మేలును ప్రజల్లోకి తీసుకుని వెళ్ళడం పట్ల ప్రత్యేకంగా అభినందిస్తున్నాము. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ద్వారా ప్రజలకి కలుగుతున్న ప్రయోజనాలు అందించే క్రమంలో వ్యాపారస్థులు కూడా ముందుకు రావాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ విజ్ఞప్తి చేసారు. ప్రభుత్వం పారదర్శకంగా పరిపాలనా వ్యవస్థ కోసం పని చేస్తోందని , అధికారులు కూడా జవాబుదారీతనం కలిగి ఉండాలని కోరారు. ఇటువంటి అవగాహన కల్పించే కార్యక్రమం లో స్వచ్ఛందంగా భాగస్వామ్యం అయిన కార్మిక సంఘాల ప్రతినిధులకి, కార్మికులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియ చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్ మాట్లాడుతూ, జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఎస్ జి ఎస్ ఎస్ పై జిల్లా స్థాయి లో చేపట్టిన అవగాహన ప్రచార కార్యక్రమం లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాను. పన్నులు తగ్గించడం వలన రవాణా రంగంలో, వాటిపై ఆధారపడిన వారికి జరిగే మేలు ను ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రజల్లో కి తీసుకుని వెళ్ళడం జరుగుతోందని పేర్కొన్నారు. ప్రజల్లోకి వెళ్ళి, ధరల్లో వచ్చిన వత్యాసాన్ని ప్రజలకి వివరించనున్నట్లు తెలిపారు. దీపావళి సందర్భంగా రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో "సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్" అవగాహన కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా పాంప్లెట్లు, పోస్టర్లను ఎమ్మెల్యే శ్రీ ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆవిష్కరించి, ప్రజలకు పన్నుల తగ్గింపుతో కలిగే ప్రయోజనాలపై మాట్లాడారు. అనంతరం ఆయన జెండా ఊపి ఆర్ట్స్ కళాశాల నుంచి లాలా చెరువు వరకు నిర్వహించిన వాక్థాన్కి ప్రారంభం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి ఆర్. సురేష్, ఎం.వి.ఐలు చింత సంపత్ కుమార్, ఎం. రవికుమార్, ఎ.ఎం.వి.ఐలు పీ.వి.వి.డి. సాయికుమార్, జి. ప్రణీత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యంతో ప్రజలను ముంచుతున్న చంద్రబాబు

-మద్యం దందాలో మీ నేతల పాత్ర పై సమాధానం చెప్పగలరా బుచ్చయ చౌదరి గారూ..!

-అంబేడ్కర్ ఆలోచనా విధానంతో పాలన సాగించిన నేత జగనన్న




**కడియం అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** కల్తీ మద్యంతో ప్రజల జీవితాలతో చంద్రబాబు నాయుడు చెలగాటమాడుతున్నారని, బెల్టు షాపులతో దందా చేస్తున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీమంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఆరోపించారు. జగనన్న ఆరోగ్యం కోసం ఒక చారిత్రాత్మకమైన చర్యలు చేపడితే..17 మెడికల్ కాలేజీ లను చంద్రబాబు నాయుడు ప్రైవేటుకు దారా దత్తం చేసేందుకు, పేదలకు ఆరోగ్యం అందకుండా చేసేందుకు పేద ప్రజల వైద్యాన్ని వ్యాపారంగా చేస్తున్నారని ఆరోపించారు. జగనన్న అంబేద్కర్ ఆలోచన విధానంతో పాలన సాగించి ప్రతి పేదవాడిని ఆదుకునేందుకు వినూత్నమైన పథకాలతో సంక్షేమాన్ని అందించారని జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ అన్నారు. కల్తీ మద్యాన్ని రాష్ట్రంలో విచ్చలవిడిగా అమ్మకాలు సాగిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని, కల్తీ మద్యం విషయంలో చంద్రబాబు నాయుడుకు నైతికత ఉంటే రాజీనామా చేయాలని మాజీ మంత్రి వేణు డిమాండ్ చేశారు. మద్యం దందాలో రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకుల పాత్ర పై గోరంట్ల బుచ్చి చౌదరి గారు సమాధానం చెప్పగలరా అని మాజీ మంత్రి వేణు ప్రశ్నించారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గం కడియం మండలం జేగురుపాడు గ్రామంలో శుక్రవారం రచ్చబండ కార్యక్రమానికి మాజీ మంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమావేశానికి మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు యాదల సతీష్ చంద్ర స్టాలిన్ ఆధ్వర్యం వహించి అధ్యక్షత వహించారు. రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు, సీనియర్ నాయకులు నక్కా రాజబాబు, నియోజక వర్గ పరిశీలకులు నక్కా శ్రీ నగేష్, నాయకులు కొత్తపల్లి శివాజీ తాడాలా చక్రవర్తి, యసి సెల్ రాష్ట్ర కార్యదర్శి విపర్తి పణి, మాజీ సొసైటీ ఛైర్మెన్స్ తిరుమలశెట్టి శ్రీనివాస్ వెలుగుబంటి అత్యుత్ రామ్ గారపాటి బుజ్జిబాబు, ఈలి గోపాలరావు వేమగిరి జమిందర్ మెల్లిమి గంగరాజు అయినవిల్లి వెంకన్న, జేగురుపాడు ఎంపీటీసీ ఆకుల సుధాకర్ మాజీ ఎంపీటీసీ నాగిరెడ్డి శివాజీ, ఫిషర్మెన్ సొసైత్ ప్రెసిడెంట్ సాక కిరణ్ కుమార్ బుడ్డిగా లచ్చయ్య అంగర రాజు బోడపాటి చిన్నారావు పెనుమాక శ్రీను బోడపాటి సత్యనారాయణ బట్టు చిన్ని అధిక సంఖ్యలో మహిళలు హాజరయ్యారు. కల్తీ మద్యంపై గవర్నర్ కు వినతి పత్రం ఇచ్చేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణకు మహిళలు బారులు తీరి సంతకాలు చేయడం విశేషత సంతరించుకుంది.

# మత్స్య కారుల ఉద్యమంపై



తీవ్రంగా కండిస్తున్న సిపిఎం.

**దేవరాపల్లి, అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా,దేవరాపల్లి, నక్కపల్లి మండలం,రాజయ్య పేటలో బల్క్ డ్రగ్ పార్క్ కు వ్యతిరేకంగా మత్స్యకారులు చేస్తున్న పోరాటం పై (పోలీసులు) ప్రభుత్వం ఉక్కు పాదంతో అనిచి వేసి మత్స్య కారులను ప్రభుత్వ భయ భ్రాంతులకు గురి చేసుందని దీన్ని మత్స్యకారులు ఐక్యంగా అడ్డుకుని తీరుతారని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి వెంకన్న పేర్కొన్నారు, శుక్రవారం అయన ఓ ప్రకటన విడుదల చేసారు.రాజయ్య పేటలో ప్రాంతంలో బల్క్ డ్రగ్ పార్క్ వద్దని నెలలు తర బడి మత్స్య కారులు అందోన చేస్తుంటే వారి మనో భావాలను పరిగణం లోకి తీసు కోకుండా ప్రభుత్వ కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేయడం కోసం మత్స్యకారులు ఉద్యమంపై ఉక్కు పాదం మోపాలని చూస్తుందని దీనికి తగిన మూల్యం చెల్లించు కోక తప్పదని హెచ్చ రించారు వందలాది మంది పోలీసులు బందో బస్తుకోసం నక్కపల్లిపల్లి మండలం,రాజయ్య పేట చేరుకున్నారన్నాని తెలిపారు.సివిల్ పోలీసులతో పాటు,ఆర్మ్ రిజర్వ్ పోలీసులు,స్పెషల్ పార్టీ పోలీసులను మోహరించి భయ పెట్టడం కోసం గ్రామంలో కవాతు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇంటికో పోలీసు,వీధికో పికెట్ అన్నట్లుగా రాజయ్య పేటలో ఉందన్నారు ప్రస్తుతం రాజయ్య పేట మత్స్యకారులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు హింసాత్మక ఘటనలు జరగ కుండా ముందుస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా పోలీసులను భారీగా మోహరించామని చేబుతున్నారని ఇందులో వాస్తవం లేదన్నారు,సాంతి యుతంగా అందోన చేస్తున్న మత్స్యకారులను పోలీసులే రెచ్చ గోడుతున్నారని తెలిపారు రాజయ్యపేట గ్రామాన్ని పోలీసులు పూర్తిగా తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారని ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ద మన్నారు, గ్రామానికి వెళ్లే అన్ని మార్గాల్లో పోలీస్ చెకో పోస్టులు ఏర్పాటు చేసి అన్ని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారని అన్నారు ఉపమాక రోడ్డు ఆర్చి వద్ద,ఉపమాకలో, బుచ్చిరాజు పేట, బోయపాడు, దొండ వాక, సిహెచ్ఎల్ పురం కూడళ్లలో పోలీసులు పికెట్లు ఏర్పాటు చేసి తనిఖీలు చేస్తున్నారని, బల్క్ డ్రగ్ పార్క్ పనులు జరిగే ప్రాంతాలకు వెళ్లే రోడ్లలో ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేశారని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ఆటోలను ఆయా కూడళ్ల లో అడ్డుకుని ఆటోలు రాక పోకలు సాగించే వారు ఎవరు, ఎక్కడ నుంచి వస్తున్నారు. ఎక్కడకు వెళ్తున్నారనే వివరాలను తెలుసుకుంటు న్నారని తెలిపారు.యూనిఫాంలో ఉన్నవారితోనే కాకుండా మఫ్టీలో కూడ కొంతమంది పోలీసు సిబ్బందిని రంగంలోకి దించారని తెలిపారు.ఇప్పటికే మత్స్యకారులపోరాటానికి మద్దతు తెలిపిన రైతు సంఘం జిల్లా కార్యదర్శి యం అప్పల రాజును పది రోజులు నుండి గ్రుహ నిర్బంధంలో ఉంచారని ఇది అత్యంత హెయమైన చర్య అని పేర్కొన్నారు బల్క్ డ్రగ్ ఉద్యమంతో మత్స్యకారుల జీవనోపాధి పోకుండా కాపాడుకోవాలని చూస్తుంటే ప్రభుత్వం ఇటువంటి ఘాతు కానికి పూను కుంటుందని తెలిపారు. మత్స్యకారులు మాత్ర తాడో పేడో తేల్చు కుంటామని, ప్రాణాలు పోయినా బల్క్ డ్రగ్ పార్క్ ఉద్యమం ఆపే ప్రసక్తి లేదని మత్స్యకారులు పట్టుదలగా ఉన్నారని తెలిపారు. ఆందోళనకు టీడీపీ నాయకులు దూరంగా ఉండి రాజకీయమే!లక్ష్యంగా వ్యహరిస్తున్నారని తెలిపారు రాజయ్యపేటలో మత్స్యకారులు చేస్తున్న ఉద్యమం రాజకీయ రంగు పులుమి మత్స్యకారులు ఉద్యమాన్ని నీరుగార్చాలని అది కారపార్టి ప్రయత్నాలు పలించ లెదెన్నారు, గంగ పుత్రులులంతా గ్రామం కోసం,వారిప్రాణాల కోసం పోరాటం చేస్తుంటే రాజకీయ కారణాలతో టీడీపీ నాయకులు ముఖం చాటే యడం అత్యంత దుర్మార్గమన్నారు బల్క్ డ్రగ్ పార్క్ తో మత్స్యకారులు జీవనోపాధి స్థానిక ప్రజలు ఆరోగ్యం పర్యా వరణానికి తీవ్ర ప్రమాదం ఏర్పడుతుందని అగ్రహం వ్యక్తం చేశారు,పార్క్ నిర్మాణం వల్ల సముద్రంలో కాలుస్యం పెరిగి మత్స్య సంపద నాశనం అయ్యి వేలాది కుటుంబాలు రోడ్డున పడతాయని తెలిపారు. మత్స్య కారులను ఉసురు పెట్టిన ఏ ప్రభుత్వాని పుట్ట గతులు ఉండవని తెలిపారు వెంటనే రాజయ్యపేట నుండి పోలీసులను వెనుకకు రప్పించి బల్క్ డ్రగ్ పార్క్ ను రద్దు చేయాలని వెంకన్న డిమాండ్ చేసారు.

# బ్యాంక్ ఉద్యోగుల మోసాలకు రైతులపై కక్ష సాధింపులకు పాల్పడమేంటి?










శ్మశానాన్ని ఆక్రమించిన వైసీపీనేతపై తక్షణమే చర్యలు తీసుకోండి : ప్రత్తిపాటి

ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన మాజీమంత్రి ప్రత్తిపాటి

పట్టణంలోని హిందూ, క్రిస్టియన్ శ్మశానాన్ని ఆక్రమించి, నిర్మాణాలు చేపట్టిన వైసీపీ మాజీ కౌన్సిలర్ పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోండి

వైసీపీ ప్రభుత్వ రీసర్వే వల్ల లింగారావుపాలెం వాసులకు తలెత్తిన సమస్య పరిష్కరించండి.

తప్పిపోయిన బాలుడి ఆచూకీ కనిపెట్టడానికి 3 నెలలా? బిడ్డను పోగొట్టుకున్న తల్లిదండ్రుల ఆవేదన పోలీసులు పట్టించుకోకపోతే ఎలా?

వైసీపీ ప్రభుత్వ బుద్రతక్కువ నిర్ణయమైన రీసర్వే వల్ల రైతులు ఇప్పటికీ ప్రభుత్వ కార్యాలయాల వద్ద పడిగాపులు పడుతున్నారు

త్వరలోనే భూ సమస్యల పరిష్కారం కోసం నియోజకవర్గస్థాయి రెవెన్యూ సమీక్ష సమావేశం...

**చిలకలూరిపేట అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** తాము రుణం కోసం తాకట్టు పెట్టిన బంగారం స్థానంలో నకిలీ బంగారం ఉంచి, నమ్మకంతో తమను మోసగించారని, న్యాయస్థానం చెప్పినా వినకుండా, ఎన్నోఏళ్లుగా తమకు న్యాయం చేయకుండా కోర్టులు, కేసులంటూ బ్యాంక్ మేనేజ్ మెంట్ తమను అష్టకష్టాలు పెడుతోందని యడ్లపాడు మండలంలోని పలు గ్రామాల రైతులు తమ ఆవేదనను మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసు కొచ్చారు. శుక్రవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) నిర్వహించి కూటమి నాయకులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా యడ్లపాడు మండల కేంద్రంలోని ప్రధాన బ్యాంక్ లో గోల్డ్ అప్రైజర్, మరికొందరు సిబ్బంది కలిసి చేసిన మోసానికి బ్యాంకు మేనేజ్ మెంట్ తమను వేధిస్తోందని, రుణాలు ఇవ్వకుండా.. తాకట్టులో ఉన్న బంగారం తిరిగివ్వకుండా ముప్పుతిప్పలు పెడుతోందని సదరు మండలంలోని పలు గ్రామాల రైతులు ప్రత్తిపాటికి తెలిపారు. రైతుల ఆవేదనపై స్పందించిన ఎమ్మెల్యే బ్యాంకు అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని చెప్పారు. ఎప్పుడో జరిగిన మోసం ఇప్పటికీ తేలకపోవడమేంటని.. సమస్య పరిష్కరించకుండా ఎన్నాళ్లు అమాయక రైతుల్ని ఇబ్బంది పెడతారని ప్రత్తిపాటి ప్రశ్నించారు. రోజుల వ్యవధిలో సమస్య పరిష్కరించాలని లేకుంటే రైతుల ఆగ్రహానికి మీరే మూల్యం చెల్లించాల్సి వస్తుందని, సమస్య త్వరగా పరిష్కరించకుంటే రైతులు బ్యాంకు వద్ద ధర్నా చేస్తామంటున్నారని ప్రత్తిపాటి అధికారులకు తేల్చిచెప్పారు. ఎవరూ అధైర్యపడవద్దని, సమస్య పరిష్కరించేలా చొరవ తీసుకుంటానని ప్రత్తిపాటి రైతులకు భరోసా ఇచ్చారు.

**శ్మశానాన్ని ఆక్రమించిన వైసీపీ మాజీ కౌన్సిలర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోండి..**

పట్టణంలోని 12, 13 వార్డుల పరిధిలోఆర్.సీ.ఎమ్ చర్చి ఎదురుగా ఉన్న హిందూ, క్రైస్తవ శ్మశానాన్ని ఆక్రమించి, నిర్మాణాలు చేపట్టిన వైసీపీ మాజీ కౌన్సిలర్ షేక్ కాలేషావలి వ్యవహారంపై టీడీపీ నేతలు, స్థానికులు ప్రత్తిపాటికి ఫిర్యాదు చేశారు. వైసీపీ ప్రభుత్వంలో అప్పటి మాజీమంత్రికి ప్రధాన అనుచరుడిగా ఉన్న సెంట్రింగ్ మేస్త్రి అయిన కాలేషావలి శ్మశానాన్ని ఆక్రమించి షెడ్లు వేసి, వాటిని ఇతరులకు లీజుకు ఇచ్చాడని, కొంత స్థలాన్ని ఇతరులకు అమ్మినట్టు అగ్రిమెంట్లు సృష్టించాడని స్థానికులు ఎమ్మెల్యేతో చెప్పారు. సమస్యపై స్పందించిన ప్రత్తిపాటి... తక్షణమే కాలేషావలిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, పోలీసుల సహకారంతో శ్మశానం మొత్తం రీ సర్వే చేయించి, ఆక్రమణలు తొలగించి.. వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫానిని ఆదేశించారు. వైసీపీని ప్రజలు ఛీకొట్టినా.. వారు చేసిన అక్రమాలు మాత్రం ఇంకా ప్రజల్ని పీడిస్తూనే ఉన్నాయని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్మశాన ఆక్రమణ వెనక ఎవరున్నా వదిలిపెట్టనని, స్థానికులకు మొత్తం శ్మశానాన్ని త్వరలోనే అప్పగిస్తామని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు.

**వైసీపీ ప్రభుత్వం శ్మశానంగా నిర్ధారించింది...**

లింగారావుపాలెంలో 58 ఏళ్లుగా కొన్ని కుటుంబాలు ఒకచోట నివాసముంటున్నాయని, గతంలో టీడీపీ ప్రభుత్వంలో గ్రామస్తుల సహకారంతో ఆ స్థలాన్ని ఇళ్లపట్టాలుగా మార్చి, వారికే కేటాయించారని, గతంలో కలెక్టర్ ఆ భూమిని పరిశీలించి 11 సబ్ డివిజన్లుగా చేసి, 11 ఎల్.పీ నంబర్లు మంజూరు చేయించారని, అదేభూమిని రీ సర్వే పేరుతో వైసీపీ ప్రభుత్వం శ్మశానంగా నిర్ధారించిందని ఆ ఊరివారు ప్రత్తిపాటికి తెలియచేశారు. ఇళ్లపట్టాలకు ఇచ్చిన భూమికి బదులుగా వేరే సర్వే నంబర్లో అంతే సమానమైన భూమిని కేటాయించినా.. సర్వే నంబర్లు వేరైనా వాస్తవాలు గుర్తించకుండా తప్పులు చేశారని చెప్పారు. రైతులిచ్చిన దరఖాస్తును పరిశీలించిన ప్రత్తిపాటి.. భూమి మొత్తాన్ని రీ సర్వే చేసి, నివాసముంటున్నవారికి న్యాయం చేయాలని, సదరు భూమికి బదులు భూమి తీసుకున్నవారి స్థలం ఎక్కడుందో, ఏ సర్వే నంబర్లో ఉందో నిర్ధారించి, ఎవరిది వారికి విడగొట్టి సమస్య పరిష్కరించేలా చూడాలని స్థానిక తహసీల్దార్ని ఆదేశించారు. వీలైనంత త్వరగా సమస్య పరిష్కరించి సమస్య పరిష్కార పురోగతి, తనకు తెలియచేయాలన్నారు. వైసీపీ ప్రభుత్వ బుద్ర తక్కువ నిర్ణయాల్లో జగనన్న శాశ్వత భూహక్కు- రీసర్వే ఒకటని, దీనివల్ల రైతులు ఇప్పటికీ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ పడిగాపులు పడుతున్నారని ప్రత్తిపాటి తెలిపారు.

**తప్పిపోయిన పిల్లాడి ఆచూకీ కనిపెట్టలేకపోతే ఎలా?**

3 నెలల క్రితం తమఅబ్బాయి షేక్ ఆషిక్ (15 సంవత్సరాలు) తప్పిపోయాడని, అప్పుడే పోలీసులకు ఫిర్యాదు చేసినా, ఇప్పటికీ ఆచూకీ కనుక్కోలేదని 19వ వార్డుకి చెందిన మైనారిటీ దంపతులు ప్రత్తిపాటికి ఫిర్యాదుచేశారు. వారి విజ్ఞప్తిపై స్పందించిన ప్రత్తిపాటి.. తల్లిదండ్రుల ఆవేదన పట్టించుకోకుంటే ఎలాగని పోలీసుల్ని ప్రశ్నించారు. తక్షణమే ప్రత్యేక బృందాల సాయంతో బాలుడి ఆచూకీ కనిపెట్టే ప్రయత్నం చేయాలని, అప్పటికీ దొరక్కపోతే రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లకు సమాచారమివ్వాలని, అవసరమైతే డీజీపీ కార్యాలయాన్ని సంప్రదించి, సాంకేతిక పరిజ్ఞానం సాయంతో పిల్లాడి ఆచూకీ కనిపెట్టాలని పోలీసుల్ని ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్)లో ఎక్కువగా భూ సమస్యలే వస్తున్నాయని, వీటి పరిష్కారం నిమిత్తం త్వరలోనే నియోజకవర్గస్థాయి రెవెన్యూ సమీక్ష సమావేశం నిర్వహిస్తానని ఈ సందర్భంగా ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమల రవి, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు వీర రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయిపై దాడికి చేసిన నిందితుడినిపై చర్యలు తీసుకోవాలి..





**అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై దాడికి పాల్పడిన రాకేష్ కిషోర్ పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సవరపు వెంకట్ అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ భూషణ్ రామకృష్ణ గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తూ నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఐ. పోలవరం మండలం తహసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన, ధర్నా చేపట్టారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో డిటి మహాలక్ష్మి నాయుడు కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సవరపు భైరవమూర్తి, జిల్లా ఎంఎస్పి ఉపాధ్యక్షులు వీధి చిరంజీవి మాదిగ, గౌరవ అధ్యక్షులు ఉందుర్తి కిషోర్, వీధి వెంకటేశ్వరరావు, విహెచ్పీఎస్ మండల అధ్యక్షులు జొన్నాడ రాజు, జొన్నాడ అజయ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ప్రకాష్, నేదునూరి హరి, వేపాటి సత్తిబాబు, ముమ్మిడివరపు మన్యం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కిర్లంపూడి ఎంపీపీ తోట రవి పుట్టినరోజు వేడుకలు

హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** స్థానిక రాజమండ్రి రోడ్ లోని పరిణయ ఫంక్షన్ హాల్ లో కిర్లంపూడి ఎంపీపీ తోట రవి పుట్టినరోజు వేడుకలు నియోజకవర్గ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ భూపాలపట్నం ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఈరోజు నా పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియా ద్వారా, ఫోన్ ద్వారా, ప్రత్యక్షంగాను, పరోక్షంగాను, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతా వందనాలు తెలియజేసుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, అడపా భరత్, జీను మణిబాబు, జగ్గంపేట ఎంపీపీ అత్తులూరి నాగబాబు, తోట గాంధీ, వీరం రెడ్డి కాశి బాబు, బుర్రి సత్తిబాబు, కోర్పు సాయి తేజ, కొత్త కొండబాబు, జనపరెడ్డి సుబ్బారావు, అనుకూల శ్రీకాంత్, రేఖ బుల్లి రాజు, బస్వా చినబాబు, బో ది రెడ్ల సుబ్బారావు తూము కుమార్, గోవింద నాయుడు, పాండ్రంగి రాంబాబు, దాపర్తి సీతారామయ్య, య సీఎం అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## జస్టిస్ గవాయ్ మీద దాడిని ఖండించిన ఎమ్మార్పీఎస్

ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గర్నేపూడి వినయ్ మాదిగ




**యర్రగొండపాలెం అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** దేశ అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు,పద్మభూషణ్ మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా అధికార ప్రతినిధి గర్నేపూడి వినయ్ మాదిగ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని అంబెద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వినయ్ మాట్లాడుతూ చీఫ్ జస్టిస్ గవాయ్ మీద దాడికి చేసేందుకు ప్రయత్నం చేసిన లాయర్ రాకేష్ కిషోర్ మీద కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని,దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి శిక్షలు పడేలా సమగ్రమైన విచారణ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ దాడి అనాగరికమైనదని,ప్రజాస్వామిక స్ఫూర్తి రాజ్యాంగ మీద జరిగిన దాడి అన్నారు.దళితుడైన బిఆర్ గవాయ్ పై దాడి చేసి దళిత,పీడిత వర్గాల ప్రజలను మనోవేదనకు గురి చేసిందని అన్నారు.కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేక దాడికి తెగపడుతున్నాయని మండిపడ్డారు.ఈలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా సుప్రీంకోర్టులో అనుభవం కలిగిన ప్రజా స్వామిక దృక్పథం కలిగిన విశ్రాంత జడ్జీలను నియమించి విచారణ జరిపించాలని కోరారు.న్యాయవ్యవస్థలో జరిగిన దాడి యావత్తు దేశం సిగ్గుపడేలా చేసిందని అన్నారు.అనంతరం ర్యాలీగా బయలుదేరి తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ ఉప్పాలపాటి విజయ్ బాస్కర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చెదూరి అశోక్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బరిగెల దాసు,గంగయ్య,కోట దేవిడ్,బడిపాటి ఓబులు, కే గురవయ్య,ఇస్సాకు,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలకు సర్వం సిద్ధం చేసిన నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్



**కాకినాడ జిల్లా జగ్గంపేట, గండేపల్లి అక్టోబర్ 17:** స్థానిక రాజమండ్రి రోడ్ లోని పరిణయ ఫంక్షన్ హాల్ లో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ శనివారం జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్ తో కలిసి ఏర్పాట్లును పర్యవేక్షించారు. నేషనల్ హైవే కి ఎక్కడ ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఇక్కడికి వచ్చే వెహికల్స్ కు పార్కింగ్ పాయింట్లు ఏర్పాటు చేయడం జరిగిందని రేపు ఎమ్మెల్యే నెహ్రూకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చే వేలాదిమంది అభిమానులకు మధ్యాహ్న భోజన ఏర్పాట్లు కూడా చేయడం జరిగిందని నవీన్ తెలియజేశారు. ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, తోట రవి, వీరం రెడ్డి కాశిబాబు, జనపరెడ్డి సుబ్బారావు, బుర్రి సత్తిబాబు, తోట గాంధీ, అనుకుల శ్రీకాంత్, భూపాలపట్నం ప్రసాద్, తూము కుమార్, ముంద్ర ఎర్రబాబు, దాపర్తి సీతారామయ్య, యల్లమిల్లి సీఎం, పెనుమర్తి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు,

## ప్రజా నాయకుడు జ్యోతుల నెహ్రూ పై అభిమానంతో ఉంగరాల గణేష్ తన రక్తంతో నెహ్రు చిత్ర పటం పెయింటింగ్




**అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం రంప యర్రంపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఉంగరాల గణేష్ తన అభిమాన నాయకుడు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ గారి పుట్టినరోజు సందర్భంగా తన రక్తంతో బొమ్మ వేయించి దానిని ఫోటో ఫ్రేమ్ గా తయారు చేయించి ప్రజా నాయకుడు, జగ్గంపేట నియోజకవర్గ శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ గారికి రేపు అనగా అక్టోబర్ 18 వ తేదీ జగ్గంపేట పరిణయ ఫంక్షన్ హాల్లో వేలాదిమంది అభిమానుల సమక్షంలో జరుగుతున్న జన్మదిన వేడుకల్లో తన అభిమాన నాయకుడు జ్యోతుల నెహ్రు గారికి అందచేస్తానని తెలియజేశారు.

## రబీ డ్రై స్వోయింగ్ కిట్స్ తయారుచేయు విధానం

దేవి సాయి గ్రూప్ సహాయ సహకారంతో



**రౌతులపూడి అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రకృతి వ్యవసాయ డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు మేనేజర్ జె ఎలియాజార్ ఆదేశాలు మేరకు రౌతులపూడి మండలంలో ఏవో ఈశ్వరరావు అండ్ యం టి వరలక్ష్మి ఆధ్వర్యంలో రబీ డ్రై స్వోయింగ్ కిట్స్ తయారీ చేయడం జరిగింది ఇది హార్టికల్చర్ క్రాప్స్ లో ఇంటర్ క్రాప్స్ వేయడానికి ఆర్ డి ఎస్ కిట్స్ తయారీ చేయడం జరిగింది విత్తనం రకాలు జొన్న,మొక్కజొన్న, గంటలూ, ఉలవలు,రాగులు,కొర్రలు, జనుము, మినుము,పెసర,నువ్వులు, ఆకుకూరలు= గోంగూర, తోటకూర, మెంతులు,పాలకూర, ఈ విత్తనాలు రకాలుతో ఆర్ డి ఎస్ కిట్స్ తయారీ చేయడం జరిగింది పి వి వి సత్యనారాయణ యూనిట్ ఇంచార్జ్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

## దళిత యువకుడి వైద్య ఖర్చులకు కంబాల శ్రీనివాసరావు నుంచి ?50,000 ఆర్థిక సహాయం

సామాజిక బాధ్యతతో ముందుకొచ్చిన విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు %-% బీజేపీ నాయకుడు



**గోకవరం, అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా మానవత్వం అంటే మాటల్లో కాదు ం కర్మలోనూ ఉండాలని చూపిస్తూ విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన రాష్ట్ర అధ్యక్షులు, బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. కోరుకొండ మండలం కణుపూరు గ్రామానికి చెందిన ఎడ్ల అర్జున్ కుమారుడు ఎడ్ల గౌతమ్ హర్ష తీవ్రమైన అనారోగ్యంతో పోరాడుతున్నాడు. చిన్న వయసులోనే అతని మెదడులో గడ్డలు ఏర్పడి క్యాన్సర్‌గా మారడం కుటుంబాన్ని ఆర్థికంగా దెబ్బతీసింది. చికిత్స ఖర్చులు భరించలేని స్థితిలో ఉన్న కుటుంబం గ్రామస్తుల సాయం కోరింది. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన ఆనం చల్లారావు ఆధ్వర్యంలో గ్రామస్థులు, దళిత యువత కంబాల శ్రీనివాసరావును కలిసి పరిస్థితిని వివరించారు. కుటుంబం ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్న కంబాల శ్రీనివాసరావు తక్షణమే స్పందించి ?50,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

**సహాయం అందజేస్తూ ఆయన అన్నారు ం**

ఇలాంటి క్లిష్ట సమయంలో మనం ఒకరికి ఒకరం అండగా నిలవడం మన మానవ ధర్మం. గౌతమ్ త్వరగా కోలుకోవాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, దళిత యువత, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కంబాల శ్రీనివాసరావు సేవా మనసును అభినందిస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. స్థానికులు మాట్లాడుతూ ం అధికార పదవులు లేకపోయినా, ప్రజల బాధలో భాగస్వామి అవుతున్న కంబాల శ్రీనివాసరావు నిజమైన ప్రజానాయకుడు," అని ప్రశంసించారు.

## తామరపల్లి పంచాయతీలో 'డ్రై డే ఫ్రైడే' కార్యక్రమం ం గ్రామ శుభ్రత, ఆరోగ్య పరిరక్షణకు ముందుకొచ్చిన ఎంపీటీసీ వంశి కుంజం

యాంటీ లార్వా మందు పిచికారీతో దోమల నివారణ చర్యలు వేగవంతం





**రంపచోడవరం, అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం తామరపల్లి పంచాయతీకి చెందిన కొమరవరం గ్రామంలో శుక్రవారం "డ్రై డే ఫ్రైడే" కార్యక్రమాన్ని గ్రామ ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించారు. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, వ్యాధుల నివారణ లక్ష్యంగా ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యుడు వంశి కుంజం స్వయంగా బ్లీచింగ్ పొడి చల్లి, డ్రెయినేజీ కాలువల్లో నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో యాంటీ లార్వా మందు పిచికారీ చేశారు. గ్రామ ప్రజలతో మాట్లాడి అక్కడి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామస్తులు తాగునీటి సరఫరా సక్రమంగా లభించడం లేదని వివరించగా, వంశి కుంజం వెంటనే స్పందించి మీ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తాను. తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి కృషి చేస్తాను," అని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామ ప్రజలు స్వచ్ఛతపై మరింత శ్రద్ధ వహించాలని, నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యాధులు మన చుట్టుపక్కల నుంచే వస్తాయి. పరిశుభ్రతను అలవాటు చేసుకుంటే మన గ్రామం ఆరోగ్యవంతంగా ఉంటుంది," అని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పద్మ సుహాసిని, వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానిక యువత, మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు





**చెరుకుపల్లి : అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్ )** మండల పరిధిలోని పంచాయతీ సిబ్బంది విధిగా విధులు నిర్వహించాలని ఎంపీడీవో షేక్ మహబూబ్ సభాని అన్నారు. దీమ్ - 5, క్లీన్ అండ్ గ్రీన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని అంగన్వాడి కార్యకర్తలకు, డ్వాక్రా యానిమేటర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు.ముఖ్యంగా పారిశుధ్య కార్మికులు తడి, పొడి చెత్త సేకరణలో చిత్తశుద్ధి పాటించాలన్నారు. రోజువారీ విధుల్లో భాగంగా పారిశుధ్య కార్మికులు వచ్చే వ్యర్థాలను తడి , పొడి భాగాలుగా గుర్తించి వాటికి అనుగుణంగా చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించాలని ఆయన సూచించారు. తడి, పొడి చెత్త పట్ల సిబ్బంది గ్రామాల్లోని ప్రజలు కూడా అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా శు క్రవారం ముగింపు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పలువురు సిబ్బందిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో పంచాయతీ అధికారులు, మండలంలోని పారిశుద్ధ్య కార్మికులు, డ్వాక్రా యానిమేటర్లు పలువురు పాల్గొన్నారు.

## విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు 496 వ వర్ధంతి.



**యానం అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** దక్షిణ భారతదేశ చక్రవర్తి స్వర్ణయుగాన్నిస్థాపించిన విజయనగర సామ్రాజ్యచక్రవర్తి ఆంధ్రభోజు మూరు రాయరగండ-కన్నడ రాజ్యరమణ బిరుదాంకితులు శ్రీకృష్ణదేవరాయలు 496 వ వర్ధంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రాంతీయ పరిపాలన అధికారి అంకిత్ కుమార్,ఎస్పీ-వరద రాజన్,ఎస్.ఐ-పునీత్ రాజ్,ట్రాఫిక్ ఎస్.ఐ- శేరు నూకరాజు,కొల్లు ప్రసాద్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్.ఐ-శేరు నూకరాజు మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు శ్రీ కృష్ణదేవరాయలు విజయనగర సామ్రాజ్య చక్రవర్తి-తెలుగు ప్రబంధ కవి,సాహితీ సమరాంగణ సార్వభౌముడుగా ప్రఖ్యాతి చెందారని, శ్రీకృష్ణదేవరాయలు 20సంవత్సరాల వయసులో 1509 ఫిబ్రవరి 4న విజయనగర సింహాసనాన్ని అధిష్ఠించారని,రాయల పాలనలో విజయనగర సామ్రాజ్యము అత్యున్నతస్థితికి కృష్ణరాయలు తెలుగు- కన్నడ ప్రజలు భారతదేశాన్ని పాలించిన గొప్ప చక్రవర్తులలో ఒకరని, ఆంధ్రా-కర్ణాటక రాజ్య ప్రజలకి అభిమాన పాత్రుడు అష్టదిగ్గజాలను తన కొలువులో నిలిపిన కవితాసార్వభౌముడు ఆంధ్రజాతి పౌరుష-ప్రతాపాలను దిక్కంతాలవరకూ వ్యాప్తి చేసిన కారణజన్ముడు, తెలుగు నేలయన్న నేను-తెలుగు విభుండుడునంటూ తెలుగుజాతి కీర్తి ప్రతిష్టలను చాటిన తెలుగు సార్వభౌముడు విజయనగర సామ్రాధీశుడు- ఆంధ్రభోజ-మూరు రాయరగండ-కన్నడ రాజ్యరమణ అనే బిరదాంకితులు శ్రీకృష్ణదేవరాయలని ఈ సందర్భంగా నూకరాజు తెలిపారు.

## హక్కుల కోసం ప్రశ్నించే ఆదివాసులపై కక్షపూరిత చర్యలు తగవు కుంజ శ్రీను

ఏజెన్సీ చట్టాలను నాన్ ట్రైబల్స్‌కు తాకట్టు పెట్టే అధికారులపై చర్యలు తప్పనిసరి

అక్రమ కట్టడాలు గుర్తించి కూడా ఎందుకు తొలగించడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్






**రంపచోడవరంనియోజకవర్గం, అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం వైరామవరం మండల కేంద్రంలో నాన్ ట్రైబల్స్ అక్రమ కట్టడాలు పరిశీలన చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను మాట్లాడుతూ, షెడ్యూల్ ప్రాంతాల్లో చట్టాలను ధిక్కరిస్తూ నాన్ ట్రైబల్స్ ఆధిపత్యం పెరుగుతుండటంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

**శ్రీను పేర్కొంటూ**

1824లో అమలులోకి వచ్చిన షెడ్యూల్ డిస్ట్రిక్ట్ చట్టం, 1917 ఏజెన్సీ ట్రాక్స్ చట్టం, 1/59 ఎల్‌టిఆర్ చట్టం మరియు 1970లో సవరణ చేసిన 1/70 చట్టం స్పష్టంగా నాన్ ట్రైబల్స్ భూములు, స్థిరాస్థులు సంపాదించడం, ట్రైబల్స్ భూములు స్వాధీనం చేసుకోవడం నిషేధించాయి. అయినప్పటికీ అధికారులు చట్టాలను పక్కనబెట్టి నాన్ ట్రైబల్స్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్నారు,"

అని మండిపడ్డారు.

అధికారులు నాన్ ట్రైబల్స్‌తో లోపాయకర ఒప్పందాలు కుదుర్చుకొని అక్రమ కట్టడాలను తొలగించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఇలాంటి అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

కుంజ శ్రీను మరోవైపు తెలిపారు

వై రామవరం మండలంలో రెవెన్యూ, పోలీసు శాఖల అరాచకాలు పెరిగాయి. ఆదివాసులు తమ హక్కుల గురించి ప్రశ్నిస్తే వారిపై కక్షపూరితంగా కేసులు వేస్తున్నారు. ఆదివాసుల హక్కులు కాపాడాలనే ప్రయత్నం చేసే వ్యక్తులను బెదిరిస్తున్నారు. ఈ విషయంపై జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్‌కు తక్షణమే ఫిర్యాదు చేస్తాం,"

అని అన్నారు.

లండా శారదా దేవి అనే ఆదివాసి మహిళ ఆదివాసుల తరపున మాట్లాడినందుకు నాన్ ట్రైబల్స్ ఆమెపై హత్యాయత్నం చేసిన ఘటనను ఆయన ప్రస్తావించారు. శారదా దేవి కుటుంబానికి ప్రాణహాని ఉందని ప్రభుత్వం తక్షణమే రక్షణ కల్పించాలి," అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివాసులను కక్షపూరితంగా వేధించే వారెవరికైనా చట్టపరంగా తగిన శిక్ష పడే వరకు ఉద్యమం కొనసాగిస్తామని శ్రీను స్పష్టం చేశారు. అలాగే ఆదివాసులకు హెచ్చరిస్తూ నాన్ ట్రైబల్స్‌కి బినామాలుగా మారి మన చట్టాలను తాకట్టు పెట్టొద్దు. అది భవిష్యత్తులో మన భూములు, హక్కులు కోల్పోయే దారితీస్తుంది," అని హితవు పలికారు వైరామవరం మండల పరిధిలో నాన్ ట్రైబల్స్ అక్రమంగా కబ్జా చేసిన భూములను ప్రభుత్వం తక్షణమే స్వాధీనం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు, డివిజన్ కోఆర్డినేటర్ పీఠ ప్రసాద్, నాయకులు ముళ్ళ పురుషోత్తం రెడ్డి, లండా శారదా దేవి తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాకు నూతన వైద్యాధికారి నియామకం.



వైద్యులు,సిబ్బంది సమయ పాలన పాటించాలి.

24గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటా!

-డా. కృష్ణ మూర్తి నాయక్,

అల్లూరి జిల్లా,వైద్యాధికారి

**పాడేరు ,అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ప్రిన్సిపాల్ సెక్రెటరీ సౌరబ్ గౌర్ ప్రజా ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా ఈరోజు పదవీ భాధ్యతలు చేపట్టినట్టు డా. డి కృష్ణమూర్తి నాయక్ తెలియజేసారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి నాయక్ మాట్లాడుతూ...24 గంటలు గిరిజన ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషిచేస్తానని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న వైద్యాధికారులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు మర్యాద పూర్వకంగా మెలిగి సకాలంలో చికిత్సలు అందించాలని అన్నారు. గిరిజన ప్రాంత ప్రజలకు మరియు సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఫోన్ నంబర్ 7671868055 తో తమకు నేరుగా మాట్లాడి తెలపాలని సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవడం జరుగునని అన్నారు. అత్యవసర వైద్యం కొరకు డోలి మోతలపై ఆదివాసి రోగులను, గర్భిణిలను తరలించుట బాదాకరమని అన్నారు. డోలి మోతలను అరికట్టేందుకు ప్రత్యేక ప్రణాలికను రూపొందించి పి.హెచ్.సిలో విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, 108 అంబులెన్స్ సిబ్బంది, బైక్ అంబులెన్స్ సిబ్బంది సమన్వయంతో నివారించేందుకు కృషిచేస్తానని అన్నారు. పి.హెచ్.సి పరిధిలో ఉన్న గ్రామాలలో మాతా శిశు మరణాలను తగ్గించుటకు పి.హెచ్.సిలో ప్రతి నెల 15 సుఖ ప్రసవాలు విధిగా జరుగునట్లు చర్యలు తీసుకొవాలని వైద్యాధికారులకు ఆదేశించడం జరిగింది. ప్రసూతి తేదికి వారం రోజులు ముందు దగ్గర్లో ఉన్న ప్రసుతీ నిరీక్షణ కేంద్రానికి లేదా బర్త్ వెయిటింగ్ హోమ్ కు తరలించాలని సూచించారు. అంబులెన్స్ 108,బైక్ అంబులెన్స్ వాహనములను ఉపయోగించుకోవాలని సూచించారు. పి.హెచ్.సిలలో అత్యవసర మందులు, వ్యాక్సిన్ లను అందుబాటులో ఉంచాలని తెలియజేశారు. వైద్య ఉద్యోగులు తమ సమస్యలు విన్నవించేందుకు ముందస్తు సమాచారంతో సంప్రదించాలని అన్నారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం సిబ్బందితో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యాక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా కంటి చికిత్సల విభాగం ప్రోగ్రామ్ అధికారి డా. టి విశ్వేశ్వరరావు నాయుడు, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పాడేరు డా టి. ఎన్ ప్రతాప్, జిల్లా కుష్టు, ఎయిడ్స్, జిల్లా క్షయ అధికారి డాక్టర్ ఎం కిరణ్ కుమార్, పి.ఓ డి.టి.టి. డా. భారతి, వైద్యాధికారులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం సిబ్బంది పాల్గున్నారు.

## సాగరపు సత్తిబాబు ని పలకరించిన మురళిరాజు

నిరుపేద కుటుంబానికి అండగా నిలుస్తున్న మురళిరాజు 5000 రూపాయల ఆర్థిక సాయం



**ప్రత్తిపాడు అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం పోతులూర్పు గ్రామంలో సాగరపు సత్తిబాబు ఇటీవల కాలంలో ఆనారోగ్యంతో బాధపడుతున్నారని తెలిసి సత్తిబాబు ని పలకరించి వారి ధైర్యం చెప్పి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో పోతులూర్పు సర్పంచ్ బొండి రాంబాబు శెట్టి సత్తిబాబు చెక్కపల్లి నాగేశ్వరరావు ఎలుగుబంటి బాబ్జి చెక్కపల్లి బుజ్జిబాబు కోలా తాతబాబు బొల్లు నాగేశ్వరరావు ,జువ్వల దొరబాబు ,పోకనాటి వెంకటేశ్వరరావు సాగరపు వారి కుటుంబ సభ్యులు,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జీఎస్టీ తగ్గింపుతో వాహన ధరలు మరింత అందుబాటులోకి రంపచోడవరం లో 'సూపర్ జీ.ఎస్.టీ సూపర్ సేవింగ్' అవగాహన ర్యాలీ ఘనంగా



**రంపచోడవరం అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా వాహనాలపై కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపుతో వినియోగదారులకు కలిగే ప్రయోజనాలను తెలియజేయడం కోసం రంపచోడవరం రవాణా శాఖ ఆధ్వర్యంలో "సూపర్ జీ.ఎస్.టీ %-% సూపర్ సేవింగ్" అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్టీవో రాజేష్ ప్రధాన అతిథిగా హాజరై మాట్లాడుతూ, వాహనాలపై జీఎస్టీ శాతం తగ్గడం వల్ల ప్రజలకు నేరుగా లాభం చేకూరుతుందని తెలిపారు. వాహన ధరలు తగ్గడంతో సాధారణ ప్రజలకు మోటారు సైకిళ్లు, కార్లు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని వివరించారు. స్థానిక వాహన షోరూమ్ డీలర్లు సంయుక్తంగా బైక్ అండ్ కార్ ర్యాలీ నిర్వహించి జీఎస్టీ తగ్గింపు పట్ల ప్రజల్లో అవగాహన కల్పించారు. ర్యాలీలో పాల్గొన్న వాహనాలు పట్టణ ప్రధాన వీధుల గుండా తిరుగుతూ "జీఎస్టీ తగ్గింపు %-% ప్రజల సౌభాగ్యం" అనే నినాదాలతో సందేశం అందించాయి. ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొని ఈ అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. షోరూం ప్రతినిధులు, రవాణా శాఖ సిబ్బంది, స్థానిక ప్రజలు కలిసి ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.

## పిల్లల ఆరోగ్యమే దేశ సంపద పౌష్టికాహారం, పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం రంపచోడవరం ఐసిడీఎస్ కేంద్రంలో ఘనంగా



**రంపచోడవరం: అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలంలోని ఐసిడీఎస్ కేంద్రంలో ఈరోజు అంగన్వాడీ పిల్లలకు సరైన సమయంలో పౌష్టికాహారం అందించడంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిన్నారుల ఆరోగ్యం, శారీరకాభివృద్ధి, విద్యాభ్యాసంపై దృష్టి సారిస్తూ అధికారులు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులు, అంగన్వాడీ టీచర్లు పిల్లలందరినీ ప్రతిరోజూ కేంద్రాలకు హాజరు కావేలా ప్రోత్సహించాలని, వారి ఆరోగ్యం, పరిశు భ్రతపై శ్రద్ధ చూపాలని సూచించారు. పిల్లలకు రుచికరంగా, సురక్షితంగా, సమయానికి పౌష్టికాహారం అందించాలన్నారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలు ఆరోగ్యపరమైన సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, స్థానిక ఆశ వర్కర్ల ద్వారా సమయానికి వైద్య సలహాలు తీసుకోవాలని సూచించారు. గర్భిణులకు అవసరమైన పౌష్టికాహారంతో పాటు తగిన వైద్య పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బంధం శ్రీదేవి, జడ్పిటిసి పందు వెంకటలక్ష్మి, ఐసిడీఎస్ సీడీపీఓ, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు మరియు సిబ్బంది పాల్గొని పిల్లలతో సంభాషించారు. పిల్లలకు పండ్లు, తీపి పదార్థాలు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.

## దివ్యాంగుల మధ్య పుట్టినరోజు... మానవత్వానికి ముద్ర వేసిన జనసేన నాయకుడు నక్కా రామరాజు

భవిత దివ్యాంగుల సెంటర్లో ప్రేమతో, సేవతో పుట్టినరోజు వేడుకలు





**గోకవరం, అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం లో స్వీయ సంతోషాన్ని సమాజంతో పంచుకుంటేనే జీవితం అర్థవంతమవుతుందని చెప్పేలా ం జనసేన నాయకుడు, గోకవరం జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు నక్కా రామరాజు తన పుట్టినరోజును ప్రత్యేకంగా జరుపుకున్నారు. స్నేహితుల మధ్య భోజనాలు, వేడుకలు నిర్వహించకుండా, రామరాజు ఈసారి గోకవరం భవిత దివ్యాంగుల సెంటర్లోని చిన్నారులతో పుట్టినరోజు జరుపుకోవడం ద్వారా మానవత్వానికి ముద్ర వేశారు. ఈ సందర్భంలో దివ్యాంగ పిల్లలకు పెన్నులు, వాటర్ బాటిల్స్, చాక్లెట్లు అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఆయన మిత్రులు కూడా పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. రామరాజు మాట్లాడుతూ దివ్యాంగ పిల్లల ముఖాల్లో చిరునవ్వు చూడటం నాకు నిజమైన ఆనందం. ఈ సెంటర్లో ఎవరికైనా పుట్టినరోజు వచ్చినప్పుడు చెప్పండి, వారికీ అయ్యే అన్ని ఖర్చులు నేను భరిస్తాను," అని హృదయపూర్వకంగా తెలిపారు. ఈ సందర్భంగా రామరాజు మిత్రులు ఆయన సేవా భావాన్ని ప్రశంసిస్తూ, ఫ్లెక్సీలు కట్టించుకోవడం, హోటళ్లలో వేడుకలు జరుపుకోవడం కాకుండా, సమాజానికి ఉపయోగపడే విధంగా దివ్యాంగుల మధ్య పుట్టినరోజు జరుపుకోవడం చాలా గొప్ప విషయం," అని అభినందించారు. అదేవిధంగా పాల్గొన్న జనసైనికులు మాట్లాడుతూ ం భవిష్యత్తులో ఈ సెంటర్‌కి ఏ సహాయం కావాలన్నా మమ్మల్ని సంప్రదించండి. సేవా కార్యక్రమాల్లో మేము ఎల్లప్పుడూ ముందుంటాం," అని హామీ ఇచ్చారు. దివ్యాంగ పిల్లలతో పుట్టినరోజు వేడుకలు ఆనందభరితంగా, భావోద్వేగంగా సాగాయి. రామరాజు యొక్క ఈ మంచి నిర్ణయం స్థానికంగా అందరి ప్రశంసలు అందుకుంది.

## ఘనంగా గ్లోబల్ హ్యాండ్‌వాషింగ్ డే

**పుల్లలచెరువు అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** విజయవాహినీ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, టాటా ట్రస్ట్ సహకారంతో, యూనిసెఫ్ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే కార్యక్రమాన్ని పుల్లల చెరువు జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.సందర్భంగా టీడీపీ మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్ మాట్లాడుతూ చేతులు కడుక్కోవడం ప్రతి ఒక్కరి దినచర్యలో భాగమై ఉండాలని,40 నుంచి 50 శాతం అనారోగ్య సమస్యలు సరిగ్గా చేతులు కడుక్కోకపోవడం వల్లే వస్తున్నాయని తెలిపారు. పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులను దూరం పెట్టవచ్చని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ డైరెక్టర్ జస్టి రంగారావు గారు ముఖ్య అతిథిగా హాజరై, పిల్లల్లో పరిశుభ్రత అలవాటు పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ప్రదాన ఉపాధ్యాయులు ప్రభుజీ, పుల్లల చెరువు సర్పంచ్ సర్పంచ్ బి. ఓబులు,హెల్త్ డిపార్ట్‌మెంట్ అధికారి మంత్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.చివరగా హ్యాండ్‌వాష్ ప్రాముఖ్యతపై నిర్వహించిన పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలి..!



సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ,..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నాటకమాడుతున్నదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ విమర్శించారు. ఒకవైపు కేంద్రంలో బీసీ రిజర్వేషన్ల బిల్లును, ఆర్డినెన్స్‌ను అడ్డుకుంటూ ఇంకోవైపు రాష్ట్రంలో ఈనెల 18న బీసీ జేఏసీ రాష్ట్ర బంద్‌కు బీజేపీ మద్దతు ఇచ్చిందని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసే పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీరుకు వ్యతిరేకంగా పోరాడితేనే ఈనెల 18న బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్రబంద్‌లో పాల్గంటామనీ, లేదంటే స్వతంత్రంగా ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే ఈ పోరాటంలో బీసీ సంఘాలు, అభ్యుదయవాదులు, ప్రజాతంత్రవాదులు భాగస్వాములు కావాలని కోరారు. బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా శుక్రవారం చలో రాజ్‌భవన్ కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఆయన పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్‌లోని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసిందన్నారు. అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో ఏకగ్రీవంగా ఆమోదించి బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపించిందని వివరించారు. అర్నెల్లైనా ఆమోదించలేదని చెప్పారు. రాష్ట్ర మంత్రివర్గం ఆర్డినెన్స్‌ను ఆమోదించి గవర్నర్‌కు పంపిస్తే దాన్ని కూడా కేంద్రానికి పంపించారని గుర్తు చేశారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లకు సంబంధించి జీవో నెంబర్ తొమ్మిదిని విడుదల చేసిందన్నారు. ఆ జీవోపై హైకోర్టు స్టే విధించిందని చెప్పారు. ఆ స్టేను సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయిస్తే ఆ పిటిషన్‌ను తిరస్కరించిందని వివరించారు. పాత రిజర్వేషన్ల ప్రకారమే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించుకోవాలంటూ సూచించిందని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైనే ఉందన్నారు. ఈనెల 18న బీసీ జేఏసీ రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చిందనీ, అన్ని రాజకీయ పార్టీల మద్దతునూ కోరిందని చెప్పారు. ఈ బంద్‌కు బీజేపీ కూడా మద్దతు ప్రకటించిందని గుర్తు చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందనీ, బీసీ రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత ఆ పార్టీపైనే ఉందని అన్నారు. కాంగ్రెస్ కూడా బంద్‌కు మద్దతు ఇచ్చిందన్నారు. ఇప్పుడు రాష్ట్రబంద్ ఎవరికి వ్యతిరేకంగా జరుగుతున్నదని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీకి ఎనిమిది మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలున్నారని వివరించారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న కేంద్ర ప్రభుత్వాన్ని బీజేపీ ప్రజాప్రతినిధులు అడుగుతారా?అని ప్రశ్నించారు. బీసీ జేఏసీ నేతలు ఆలోచించాలనీ, కేంద్రం తీరుకు వ్యతిరేకంగా బంద్ నిర్వహించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షం నిర్వహించాలనీ, కేంద్రంపై పోరాడాలని సూచించారు. అప్పుడే రాష్ట్ర ప్రభుత్వానికి ఈ అంశంలో సీపీఐ(ఎం) మద్దతునిస్తుందని చెప్పారు. బంద్‌కు బీజేపీ మద్దతు ఇవ్వడంతో ప్రజలకు సరైన దిశ ఉండబోదని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని కోరుతూ కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు శుక్రవారం చలో రాజ్‌భవన్ కార్యక్రమానికి ఆయన పిలుపునిచ్చారు. ఈనెల 18న బీజేపీకి వ్యతిరేకంగా బంద్ చేపడితే పాల్గంటామనీ, లేదంటే అదేరోజు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండలాలు, పట్టణాల్లో ప్రదర్శనలు, ధర్నాలు, బైక్ యాత్రలు నిర్వహిస్తామనీ, కేంద్రం తీరును నిరసిస్తామని అన్నారు. ఇందులో బీసీ సంఘాలు, అభ్యుదయ సంఘాలు, ప్రజాతంత్రవాదులు పాల్గనాలని కోరారు.

**బీసీ రిజర్వేషన్లకు ప్రధాన అవరోధం బీజేపీ : తమ్మినేని**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కేంద్రం అడ్డుకునే రాజకీయ పార్టీని అందరూ గుర్తించాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. ఈ రిజర్వేషన్లకు ప్రధాన అవరోధం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని విమర్శించారు. ఆ పార్టీకి, ఆ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈనెల 18న బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్ర బంద్ జరగాలన్నారు. బీజేపీ ఉన్న వేదికల్లో తాము పాల్గనేది లేదని స్పష్టం చేశారు. తాము స్వతంత్రంగా ఉద్యమాలను చేపడతామని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం కేంద్రంపై పోరాడాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. అఖిలపక్షం సహకారంతో ఢిల్లీ కేంద్రంగా ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు టి జ్యోతి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో 2వ స్థానంలో నల్గొండ జిల్లా..!!

ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో 2వ స్థానంలో నల్గొండ

జిల్లా జిల్లా యంత్రాంగాన్ని అభినందించిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ పి. గౌతమ్

గృహనిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ కు ల్యాప్ టాప్ ప్రశంసా పత్రం బహుకరణ

**నల్గొండ అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, గ్రౌండింగ్, చెల్లింపులు, ఇండ్ల పురోగతిలో నల్గొండ జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలిచింది. నల్గొండ జిల్లా రేండో స్థానంలో నిలిచినందుకుగాను రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ పి. గౌతమ్ జిల్లా యంత్రాంగానికి “నికి అభినందనలు తెలిపారు అంతేకాక బుధవారం హైదరాబాద్ లోని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో జరిగిన ఒక



కార్యక్రమంలో నల్గొండ జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ రాజకుమార్ ను అభినందించడమే కాక, ల్యాప్ టాప్ ను, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. కాగా, నల్గొండ జిల్లాకు ఇందిరమ్మండ్ల పథకం కింద మొత్తం 19625 గృహాలు కేటాయించగా, జిల్లా జిల్లా యంత్రాంగం 17247 గృహాలను మంజూరు రు చేసింది. ఇప్పటివరకు 13581 గృహాలు గ్రౌండ్ కాగా, వాటిలో 10116 గృహాలు వివిధ దశలలో ఉన్నాయి. వీటిలో కొన్ని గృహాలు పూర్తయ్యాయి. ఒక్కసెప్టెంబర్ మాసంలోనే జిల్లాలో గ919 గృహాలు గ్రౌండ్ అయ్యాయి, అంతేకాక, సెప్టెంబర్ నెలలో జిల్లావ్యాప్తంగా ఇందిరమ్మ నిర్మించుకుంటున్న బబ్దిదారులకు 60 కోట్ల రూపాయల చెల్లింపులను చేయడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్ల పై రాష్ట్ర వ్యాప్త సమీక్ష సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ అంశాలను పరిశీలించగా, నల్గొండ జిల్లా గ్రామీణ, పట్టణ ప్రాంత సర్వే ఇందిరమ్మ ఇండ్ల ఫిజికల్, ఫైనాన్షియల్ పురోగతి, ఎల్ 1.ఎల్.కె.ఎల్) దరఖాస్తుల పరిశీలన, మోడల్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం తదితర అన్ని రంగాలతో పాటు, చెల్లింపులలో కూడా నల్గొండ జిల్లా 2వ స్థానంలో నిలిచింది. కాగా మొదటి స్థానంలో నారాయణపేట జిల్లా ఉంది. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నల్గొండ జిల్లా రెండో స్థానంలో నిలిచినందుడు గాను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాది గురువారం తన తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ క్యాంపు కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖ జిల్లా అధికారులు జిల్లా యంత్రాంగానికి, పీడీ రాజ్ కుమార్ శాలువాతో గృహ నిర్మాణ శాఖ పి.డి. శుభాకాంక్షలు సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు తెలిపారు..

# బెల్లంపల్లి మండల ఎంఈఓ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా మెమోరడం ఇవ్వడం జరిగింది



పెండింగ్లో ఉన్న బిల్లులు,వేతనాలు వెంటనే చెల్లించాలి

ఆన్లైన్ హాజరు , 60 ఏండ్లు నిండితే తొలగిస్తామన్నా ప్రభుత్వ విధానం మార్చుకోవాలి

**బెల్లంపల్లి అక్టోబర్ 17(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో మధ్యాహ్న భోజన కార్మికుల పథకం యూనియన్(సిఐటియు)ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మండలంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా చేసి అనంతరం మండల ఎంఈఓ ఆఫీస్ మహేష్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా చల్లూరి దేవదాస్ సీఐటీయు మండల కార్యదర్శి మాట్లాడుతూ..మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టేటువంటి నిర్వాహకుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైంది.నెలలు గడిచిన ప్రభుత్వాలు బిల్లులు చెల్లించడం లేదు. ఇప్పటివరకు 9,10 విద్యార్థుల బిల్లులు 5 నెలలుగా పెండింగ్లో ఉన్నాయి. 2నెలల జీతాలు 7 నెలల కోడిగుడ్ల బిల్లులు పెండింగ్లో ఉన్నాయి.అదే విదంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులకి ఉదయం పూట టిఫిన్లు పెట్టాలంటూ చెప్పడం జరిగింది దీనిపై జిల్లా,మండల విద్యాశాఖ అధికారులు మధ్యాహ్న భోజన నిర్వాహకుల పైన ఒత్తిడి చేసి మరి టిఫిన్లు పెట్టించారు.ఒక్కొక్క నిర్వాహకులు 50 వేల నుండి 1లక్ష రూపాయల వరకు అప్పు చేసి మరి టిఫిన్లు పెట్టారు.టిఫిన్లు పెట్టి సంవత్సరాలు గడిచింది.ఆ టిఫిన్ల బిల్లులు కూడా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించలేదు.పథకం నిర్వహణ సక్రమంగా సాగాలంటే బకాయి వేతనాలు,బిల్లులు తక్షణమే చెల్లించాలి.యుకుబేర్ నుండి మధ్యాహ్న భోజన బిల్లులు విడుదలను మినహాయించి గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికుల వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్లో వేయాలి.రాష్ట్రమంతటా గృహలక్ష్మి పథకం అమలు చేస్తున్నారు.నేటి బాలలే రేపటి పౌరులు అంటున్న ప్రభుత్వం ఆచరణలో వివక్ష చూపుతున్నారు. అవసరమైన గ్యాస్ ను ప్రతి పాఠశాలకు ఉచితంగా సరఫరా చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది. జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలో కొత్త మేనూ తీసుకువచ్చి రెండు రకాల కూరలు పెట్టాలని, సాంబారు,రాగి జావ పోయాలని కార్మికులపై ఒత్తిడి తెస్తున్నారు.కేటాయించిన బడ్జెట్ పాత మెనూకే సరిపోవడం లేదు. కొత్త మెనూ ఎలా పెట్టాలి.కొత్త మెనూకి అదనంగా బడ్జెట్ కేటాయించి కార్మికుల అదనపు పనికి అదనపు వేతనం చెల్లిస్తేనే నిర్వహణ చేయడం సాధ్యమవుతుంది. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు, పిల్లలకిచ్చే మెనూ చార్జీలు పెంచి అందుకనుగుణంగా బడ్జెట్ను కేటాయించాలి. ఒకవైపు ప్రభుత్వాలు బిల్లులు చెల్లించట్లేదు.మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల హాజరును ఆన్లైన్ లో నమోదు చేయాలంటూ , 60 ఏళ్లు పైబడిన వాళ్లను తొలగిస్తామని అధికారులు బెదిరిస్తున్నారు.సమస్యలు పరిష్కరించకపోగా పెండింగ్లో ఉన్న బిల్లులు కూడా సకాలంలో చెల్లించకుండా మధ్యాహ్న భోజన కార్మికులను తొలగిస్తామంటూ ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదు. తమరు జోక్యం చేసుకుని పెండింగ్లో ఉన్న బిల్లులు, వేతనాలు విడుదల చేయాలని, యుకుబేర్ నుండి మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు విడుదల మినహాయించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మరియు మధ్యాహ్నం కార్మికులు మండలం అధ్యక్షురాలు ఫరీదా బేగం ఎం సరోజ లీలావతి ప్రమీల కళావతి మత్తును భారతి ఓదమ్మ శంకరమ్మ పద్మ సత్యమ్మ రాజమ్మ కనకదుర్గ లక్ష్మి లీలావతి జి అమృత పి రమాదేవి లత ఎం.రజియా బేగం మాలతి సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్స్: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం ప్రతి కార్మికురాలికి ప్రతి నెల 10,000/- వేలు రూపాయలు వేతనం చెల్లించాలి. మధ్యాహ్న భోజన పథకం బిల్లుల నిర్వహణ యూకుబేర్ నుండి మినహాయించాలి.బిఆర్ఎస్ ప్రభుత్వం పెట్టించిన టిఫిన్ డబ్బులు చెల్లించాలి. పెరిగిన ధరల కనుగుణంగా ప్రతి విద్యార్థికి రూ,,20 లు మెనూ చార్జీలు పెంచాలి.మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటీకరణ ఆపాలి.ప్రతి కార్మికురాలికి ఈపీఎఫ్,ఈఎస్ఐ మరియు ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలి. కార్మికులందరికి యూనిఫామ్ లు, ఐడి కార్డులు ఇవ్వాలి.కార్మికుల అక్రమ తొలగింపులు ఆపాలి.అధికారుల బెదిరింపులు ఆపాలి.ప్రతి ప్రభుత్వ పాఠశాలలో వంటగదిని నిర్మించాలి. గ్యాస్ ను ఉచితంగా ప్రతి పాఠశాలలకు సరఫరా చేయాలి.

## ఎఫ్ఎల్ఎన్ అమలులో ఎంఈఓలు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలదే కీలక పాత్ర : కలెక్టర్

ఉపాధ్యాయులు అందుబాటులో ఉండి

గుణాత్మక విద్య బోధించి, ప్రాథమిక స్థాయి నుండే సామర్థ్యాలు పెంపు దిశగా కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం మెదక్ జిల్లా హవేలీ ఘన్పూర్ మండలం డైట్ కళాశాలలో

**అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరీసీ (ఎఫ్ఎల్ఎన్) అమలులో ఆయా మండలాల ఎంఈఓలు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎఫ్ ఎల్ ఎన్ అమలులో భాగంగా ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థులకు కనీస సామర్థ్యాలు పెంచి గుణాత్మక విద్యా బోధన ద్వారా భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ముందుకు పోతుందని ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థుల సామర్థ్యాలు పెంపు దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. మండల విద్యాశాఖ అధికారి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, విరిగా నిర్దేశించిన లక్ష్యాల మేరకు క్షేత్రస్థాయిలో పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు పై ప్రత్యేక దృష్టి సారించాలని, పట్టిషంగా అమలు చేసి విద్యార్థులందరు కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.ఈ సంవత్సరం 10 వ తరగతి విద్యార్థులందరూ 100% ఉత్తీర్ణత విధంగా కృషిచేయాలని,ఎంఈఓ లు స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు పాఠశాలలను సందర్శించినప్పుడు ఒక పాఠశాలలో సుమారు 35 నిమిషాల సమయం కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్,, అసిస్టెంట్ మోనిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి,, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు , మండల విద్యాధికారులు పాల్గొన్నారు

## బిజెపి బిసి రిజర్వేషన్లను రద్దుచేసే కుట్రలు చేయడం హేయమైన చర్య


సీపీఐ తాండూర్ మండల కార్యదర్శి కొండు బానేష్

ఈనెల నేడు జరిగే బిసి బంద్ కు సిపిఐ సంపూర్ణ మద్దతు.



**బెల్లంపల్లి అక్టోబర్ 17(అఖండ భూమి న్యూస్):** దురహంకారఅగ్ర -కుల పక్షపాతి బిజెపి బిసి రిజర్వేషన్లను రద్దు చేసే కుట్రలు చేస్తుందని దానిని వ్యతిరేకిస్తూ బిసి సంఘాలు నేడు ఇచ్చిన బిసి బందుకు సిపిఐ సంపూర్ణ మద్దతు ఇస్తుందని అప్పటి నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ఓబిసి రిజర్వేషన్లపై వేసిన మండల్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలనే నిర్ణయాన్ని బిజెపి గట్టిగా వ్యతిరేకించిందని బిసి గుర్తింపును తిరస్కరించడం మరియు కుల ఆధారిత రిజర్వేషన్లను వ్యతిరేకించడం సంఘ్ పరివార్ ఆదేశాలను బిజెపి తూచా తప్పకుండా పాటిస్తుందని.అందుకే తెలంగాణలో బిసి రిజర్వేషన్లపై బిజెపి ద్వంద వైఖరి ప్రదర్శిస్తుందని,ఆర్ ఎస్ ఎస్ బిజెపిల చరిత్ర ఎల్లప్పుడూ అణగారిన దళితులు,అలాగే వెనుకబడిన ప్రజలకు వ్యతిరేకంగా ఉందని,అందుకే తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుకు వ్యతిరేకిస్తుందని బీసీలకు 42% రిజర్వేషన్లపై ఆర్డినెన్సు ను గవర్నర్ ఆమోదించకపోవడం బిజెపి కుట్రలో భాగమేనని,బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవో తో పాటు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టు స్టే విధించడం విచారకరమని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వెంటనే పార్లమెంట్ సమావేశాలు నిర్వహించి,రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో చేర్చి బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుకు సహకరించాలని బీసీలకు న్యాయం జరగాలని ఈనెల 18న బీసీ జేఏసీ నిర్వహించే రాష్ట్ర బంద్ కు సిపిఐ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని, సిపిఐ శ్రేణులు బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు...

# ర్షిక కల్తీ కాలనాగు





కల్తీ మందులు కల్తీ రసాయన ఎరువులతో పంటలు పండిస్తూ కల్తీ కాలనాగును పెంచి పోషిస్తున్నాం శకుని ఆకలి కేకలు మరచి పోయమా అన్నమే దొరకని ఓ రోజు వస్తుందని మరచి పోయాం ప్రకృతి మాత పచ్చకోకను చించేసి అరణ్యాలు మింగేసి తెగిన గాలిపటంలా ఆనందాన్ని అనుభవిస్తున్నాం ప్లాస్టిక్‌ను పకృతి మాత కడుపులో పడేస్తూ పడగ విప్పిన కాలుష్య కాలనాగు క్రింద ఉన్నామని మరచి పోతున్నాం అన్నం పరబ్రహ్మ స్వరూపం అని మరచిధన దర్పంతో విందులు వినోదాల పేరుతో మిగిలిన అన్నం ను పడేస్తూ చివర చెత్త డబ్బాల దగ్గరఎండిన డొక్కలతో ఆకలితో అలమటిస్తున్న అనాధలను మరచి పోతున్నాం పకృతి మన ఇంటి రేపటి దీపాలను ఆర్పేయక ముందే ప్లాస్టిక్ వాడకాన్ని కల్తీ రసాయన ఎరువులను పూర్తిగా మానేయడం మరియు చెట్లను నాటడం చెయ్యాలని కోరుకుంటూ రచన మంజుల పత్తిపాటి మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదాద్రి భువనగిరి జిల్లాతెలంగాణ రాష్ట్రం చరవాణి 9347042218

## ఉపాధ్యాయుడిగా మారిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్...





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆకస్మికంగా సందర్శించారు .పాఠశాల పరిస్థితిని సమీక్షించిన అనంతరం కలెక్టర్ స్వయంగా 10 వ తరగతి విద్యార్థులకు %ాశీశ్రీఖతీ ాఎర్వఎ% పై పాఠం బోధించారు. ఉపాధ్యాయుడిగా విద్యార్థులతో చర్చ జరిపి, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, “పాఠశాలలు విద్యాగణనకు కేంద్ర బిందువులు. ఒక చిన్న మార్పు పిల్లల జీవితాలను మారుస్తుంది. అందుకే తరచూ పాఠశాలలకు వచ్చి విద్యార్థులతో ప్రత్యక్షంగా మమేకమవడం అవసరం” అని తెలిపారు.అలాగే, ఈ పాఠశాల నుండి భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (%×ూ=ూ%) సందర్శనకు ఎంపికైన ఇద్దరు విద్యార్థినులను కలెక్టర్ అభినందించి, నోట్ బుక్స్ అందించి శుభాకాంక్షలు తెలిపారు. వారు మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారుపాఠశాల యొక్క స్థితిగతుల పైన అలాగే మధ్యాహ్న భోజన పథకం పై ఆరా తీసి మెను ప్రకారం పౌష్టికాహారం ఇస్తున్నారా లేదా అనే విషయం అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి రాజు,ఎమ్మార్వో సునీత, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి ,ఎం.ఈ.ఓ గంగారెడ్డి , ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## 18 న బంద్ విజయవంతం చేయాలని బీసీ నాయకుల పిలుపు ..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 18న శనివారం తలపెట్టిన రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలని బీసీ నాయకులు విజ్ఞప్తి చేశారు. బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడు అబ్రబోయిన రాజేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని బీసీ కుల సంఘ నాయకులు ఐక్యంగా ఏర్పాటు ఐక్య పోరాటంతోనే 42 శాతం రిజర్వేషన్లు సాధిస్తామని అన్నారు అడ్డుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని అగ్రకుల నాయకులను హెచ్చరించారు బందుకు అన్ని వాణిజ్య వ్యాపార సంబంధ సముదాయాలను మూసివేసి బందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్రబోయిన స్వామి ,తీగల తిరుమల గౌడ్, కుంచాల శేఖర్, నాగారపు ఎల్లయ్య , సీతారాం మధు, పాలకుర్తి శేఖర్ ,కడారి రమేష్, బొమ్మర శ్రీనివాస్ ,ఎండి షమ్మి, అబ్బయ్య ,కలీం, నహీం, ఆశం ఆసంశెట్టి పోచయ్య, బోడ కుంట రవి,నేతుల సుధాకర్, అబ్రబోయిన రాజు, అబ్రబోయిన రాజయ్య , పుల బోయినశంకర్ , రమేష్ పలువురు బిసి ప్రతినిధులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయంలో సమయపాలన పాటించని ఉద్యోగులను సస్పెండ్ చేసిన కలెక్టర్.....



**మునగాల అక్టోబర్ 17.(అఖండభూమి న్యూస్):** సూర్యాపేట జిల్లాలోని అధికారులకు జిల్లా కలెక్టర్ హెచ్చరిక జారీ చేశారు. అధికారుల పనితీరును తెలుసుకునేందుకు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ గురువారం నాడు జిల్లాలోని పూనకాల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఉదయం 11 గంటలకు దాటిన కార్యాలయంలోని సగానికి పైగా సిబ్బంది కార్యాలయానికి రాకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యాలయంలో సిబ్బంది సమయపాలన పాటించరా అని తాసిల్దారును నిలదీశారు. వెంటనే విధులకు గైర్హాయర్ అయిన డిప్యూటీ తహసిల్దార్, ఎంపీఎస్ఓ, జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్లతో సహా మరి కొంత మంది సిబ్బందిని సస్పెండ్ చేయాలని కలెక్టర్ తహసిల్దార్ను ఆదేశించారు. కార్యాలయ సిబ్బంది గైర్హాజర్ పై వివరణ ఇవ్వాలని తాసిల్దార్ను కోరారు....

## ఆర్డీఓ చేతులమీదుగా రక్తదాతలకు ప్రశంసాపత్రాలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (అఖండ భూమి న్యూస్):** మానవ సేవే మాధవ సేవ అనే నినాదాన్ని ఆచరణలో పెట్టిన ముస్లిం వెల్ఫేర్ కమ్యూనిటీ సభ్యులు సమాజానికి ఆదర్శంగా నిలిచారు. తలసేమియా చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని, గత నెల సెప్టెంబర్ 14వ తేదీన మీలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా ఎల్లారెడ్డిలో ముస్లిం వెల్ఫేర్ కమ్యూనిటీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరంను ఏర్పాటు చేసిన విషయం తెలిసింది. ఈ శిబిరంలో విశేషంగా పాల్గొని రక్తదానం చేసిన కమిటీ సభ్యుల సామాజిక బాధ్యతను గుర్తిస్తూ, శుక్రవారం రోజు ఎల్లారెడ్డి ఆర్డీఓ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ పార్థసింహారెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షుడు జ్యోషి శ్రీధర్ రక్తదానం చేసిన సభ్యులకు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీఓ పార్థసింహారెడ్డి మాట్లాడుతూ రక్తదానం అనేది మనిషి చేయగల అత్యుత్తమ సేవ. మీలాద్ ఉన్ నబీ సందర్భంగా సమాజానికి ఇలాంటి సేవ చేయడం ఎంతో గొప్ప పని. ముస్లిం వెల్ఫేర్ కమ్యూనిటీ చేసిన ఈ ప్రయత్నం ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలవాలి అని అన్నారు. కమ్యూనిటీ నాయకులు మాట్లాడుతూ రక్తదానం ద్వారా అనేకమంది ప్రాణాలను కాపాడవచ్చు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం వెల్ఫేర్ కమ్యూనిటీ అధ్యక్షుడు షేక్ గయాజోద్దీన్, ఉపాధ్యక్షుడు ముక్రం అలీ, సయ్యద్ మీర్, క్యాషియర్ షేక్ హైమద్, జాయింట్ సెక్రటరీ హైమద్ పాష, సభ్యులు నయీమ్, మజీద్, అఫ్రజ్, మస్కుద్ అలీ, సయ్యద్ నజీబ్ ఉల్లా, సద్దాం అలీ తదితరులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559